ప్రజాశక్తి

మంగళవారం 23 మే 2023 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

పోర్టు పనులకు సిఎం శ్రీకారం

పోర్టు పనుల ప్రారంభోత్సవం సందర్భంగా పైలాన్‌ను ఆవిష్కరిస్తున్న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

కృష్ణాజిల్లా వాసుల చిరకాల వాంఛగా ఉన్న మచిలీపట్నం గ్రీన్ ఫీల్డ్ పోర్టు నిర్మాణ పనులను సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రారంభించారు. ముందుగా ఆయన తాడేపల్లి నుంచి హెలికాప్టర్‌లో సముద్ర తీరం వద్ద పోర్టు నిర్మాణం చేపట్టే తపసిపూడి గ్రామానికి చేరుకున్నారు. సముద్రం ఒడ్డున ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై నుంచి ఆయన పూజలు నిర్వహించారు సముద్రుడికి పూజా హారతి సమర్పించిన అనంతరం జెండా ఊపి పోర్టు పనులకు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా 99 లారీలు కొండరాళ్లను సముద్రం ఒడ్డున డంప్ చేశాయి. అనంతరం మచిలీపట్నం పోర్టు పైలాన్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నగరంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ మైదానంలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో పాల్గొన్నారు. మచిలీపట్నం గ్రీన్ ఫీల్డ్ పోర్ట్ అభివద్ధి మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్, మెడికల్ కళాశాల నిర్మాణ పనుల పురోగతి తెలిపే విధంగా ఏర్పాటు చేసిన ఫోటో గ్యాలరీని సందర్శించారు. సంబంధిత ఉన్నతాధికారులు వాటి వివరాలను ముఖ్యమంత్రికి తెలియజేశారు. జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు సభకు స్వాగతం పలుకుతూ కష్ణాజిల్లా వాసుల దశాబ్దాల కల బందరు పోర్టుకు ఎంతో ఘన (మిగతా 6లో)

బందరుకు సిఎం వరాలు

మెడికల్ కళాశాల వద్ద రూ.25 కోట్లతో ఆర్‌ఒబి

6 కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి రూ.3 కోట్లు

అంబేద్కర్ భవన్‌కు రూ.5 కోట్లు

భూముల అనుభవ దారులకు పట్టాలు

పోర్టు నిర్మాణ పనులను ప్రారంభించడానికి సోమవారం మచిలీపట్నం వచ్చిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అనేక వరాలు కురిపించారు. మచిలీపట్నం ఎమ్మెల్యే పేర్ని నాని నియోజకవర్గ అభివృద్ధి పనులకు అడిగిన నిధులను మంజూరు చేశారు. నూతనంగా నిర్మిస్తున్న మెడికల్ కళాశాల వద్ద (మిగతా 6లో)

సిపిఎం నేతల ముందస్తు అరెస్టు

జిల్లా కార్యదర్శి వైఎన్ ఖండన

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మచిలీపట్నం పర్యటన సందర్భంగా శనివారం తెల్లవారుజామున 4 గంటలకు సిపిఎం నగర కార్యదర్శి బూర సుబ్రహ్మణ్యం, నగర కమిటీ సభ్యులు చిరువోలు జయరావులను అరెస్టు చేశారు. ముందుగా వారిని గృహ నిర్బంధంలో ఉంచిన పోలీసులు ఆ తర్వాత ఇనకుదురు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మధ్యాహ్నం వరకు స్టేషన్లో ఉంచారు. సిపిఎం నేతలు సుబ్రహ్మణ్యం, జయరావులను పోలీసులు అక్రమంగా (మిగతా 6లో)

సిపిఎం నేతలు సుబ్రహ్మణ్యం, జయరావులను స్టేషన్లో ఉంచిన దృశ్యం

మీడియాతో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, చిత్రంలో కాశీనాథ్, రమణరావు, దుర్గారావు

నగరాభివృద్ధిని విస్మరించిన సిఎం

బ్రిడ్జిలు, ఫ్లైవోవర్ల నిర్మాణంలో నిర్లక్ష్యం

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ నగర, రాజధాని అమరావతి అభివద్ధిని ముఖ్యమంత్రి విస్మరించారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు విమర్శించారు. విజయవాడ అజిత్ సింగ్‌నగర్‌లోని సిపిఎం కార్యాలయంలో సోమవారం బాబూరావుతో పాటు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ మంగళవారం ఉదయం 8 గంటల నుండి వాంబే కాలనీ రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం కోసం కాలనీలోనే ధర్నా నిర్వహిస్తామన్నారు. అజిత్ సింగ్ నగర్‌లో రెండో ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం, గుణదల, మధురనగర్ ఫ్లైఓవర్, అండర్ బ్రిడ్జిల నిర్మాణం పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ వివిధ సంఘాలు, ప్రముఖులను కలుపుకొని (మిగతా 6లో)

తేలప్రోలులో విషాదఛాయలు

బెంగుళూర్ వరదల్లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ మృతి

ప్రజాశక్తి - గన్నవరం : కృష్ణాజిల్లా ఉంగుటూరు మండలం తేలప్రోలులో విషాద ఛాయలు అలముకున్నాయి. బెంగళూరులో సంభవించిన వరదల్లో తేలప్రోలుకు చెందిన బత్తుల భానురేఖ (22) ప్రాణాలు కోల్పోవడం అందరినీ కలచివేసింది. మతురాలు భాను రేఖ, ఆమె సోదరుడు సందీప్ రెడ్డి, తల్లి స్వరూప బెంగుళూరులో ఉంటున్నారు. అక్క, తమ్ముడు ఇద్దరు ఇన్ఫోసిస్‌లో ఉద్యోగం చేస్తున్నారు. అమ్మమ్మ సామ్రాజ్యం తేలప్రోలులో కుమారుడి వద్ద ఉంటోంది. ఉద్యోగం రీత్యా బెంగళూరులో ఉంటున్న భాను రేఖ ఆకస్మికంగా సంభవించిన వరదల్లో మరణించడంతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. ఎంతో కష్టపడి చదువుకుని ఇంజినీరింగ్ పూర్తిచేసి పేరుందిన కంపెనీలో ఉద్యోగం సాధించి ఉన్నత స్థాయికి వెళ్లిందని సంతోషిస్తున్న సమయంలో తమ మనవరాలు కానరాని లోకాలకు వెళ్లిపోయిందని బంధువులు కంటతడి పెడుతున్నారు. ఇటీవల తేలప్రోలు వచ్చిన భాను రేఖ తిరిగి బెంగుళూరు వెళుతూ అమ్మమ్మ, మేనమామ, అతని కుమార్తెను విహారయాత్ర కోసం బెంగళూరుకు తీసుకు వెళ్లారు. అనుకోని రీతిలో వరదలు వచ్చి ఆ (మిగతా 6లో)

ద్వితీయ వర్ధంతి

కీ॥శే॥ నాగళ్ళ జానకి రామయ్య గారి కుమార్తె

కీ॥శే॥ వేమూరి ఆంజనేయరావు గారి సతీమణి

మా అమ్మ గారు

శ్రీ వేమూరి రాజ్యలక్ష్మి (చిట్టెమ్మ) గారికి

అశ్రునివాళులర్పిస్తూ...

కీ॥శే॥ శ్రీ వేమూరి రాజ్యలక్ష్మి (చిట్టెమ్మ) గారు

అమ్మా!

నీ చివరి క్షణాలలో నీతో గడపడం మా అదృష్టం... అశ్రునయనాలతో...

నీ..

ర వి

కుటుంబ సభ్యులు

కాటూరు.

కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్

సెల్ : 9440967858

శ్రద్ధాంజలి

జననం : 25-2-1944

కీ॥శే॥ వురిమి పిచ్చయ్య గారు

మరణం : 13-5-2023

చల్లపల్లి

మంచితనానికి మారుపేరుగా నిలిచి మాకు ప్రేమను పంచిన మీరు మా నుండి భౌతికంగా దూరమైనా మా మదిలో ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచి ఉంటారు. మీ మధుర స్మృతులను స్మరించుకుంటూ...

భార్య : వురిమి పుష్పవల్లి కుసుమ కుమారి

కుమారులు - కోడళ్ళు

వురిమి నాగ వెంకట శివ రవికాంత్- అంజనాదేవి

వురిమి నాగ వెంకట రజనీకాంత్ - నవ్య

కుమార్తెలు - అల్లుళ్ళు

పులవర్తి రాధాదేవి - గోపాలకృష్ణ

బయ్యా సుధారాణి - శ్రీధర్

గెల్లి లీలా సునీత - ప్రకాశరావు

మరియు మనుమలు, మనుమరాండ్రు, ముని మనుమలు, ముని మనుమరాండ్రు

దుర్గగుడి హుండీల ఆదాయం రూ.3.16 కోట్లు

ప్రజాశక్తి-వన్‌టౌన్

శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దేవస్థానం మహామండపం ఆరవ అంతస్తులో సోమవారం హుండీ లెక్కింపు కార్యక్రమం జరిగింది. 18 రోజులకు సంబంధించిన హుండీలను లెక్కించగా నగదు: రూ.3,16,30,662, బంగారం 752 గ్రాములు, వెండి: 7.628 కిలోలు యాత్రికులు సమర్పించుకున్నారు. అలాగే ఆన్‌లైన్ నందు ఈ-హుండీ ద్వారా రూ.20,422లు భక్తులు విరాళాలను చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా హుండీ లెక్కింపునకు ఆలయ పాలకమండలి ఛైర్మన్ కర్నాటి రాంబాబు, కార్యనిర్వాహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ, పాలకమండలి సభ్యులు బచ్చు మాధవీ కృష్ణ, అనుమోలు ఉదయలక్ష్మి, దేవాదాయ శాఖ అధికారులు ఎస్.వి సుబ్బారావు, ఎస్‌పిఎఫ్ మరియు వన్‌టౌన్ పోలీసు సిబ్బంది హుండీ లెక్కింపును పర్యవేక్షించారు.

దుర్గమ్మను దర్శించుకున్న ప్రముఖులు

దుర్గమ్మను రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.జయసూర్య కుటుంబ సభ్యులు, హై కోర్టు యాక్టింగ్ చీఫ్ జస్టిస్ ఆకుల వెంకట శేషసాయి కుటుంబ సభ్యులు, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి.సుజాత సోమవారం దర్శించుకున్నారు. వీరికి ఆలయ ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ కర్నాటి రాంబాబు, ఆలయ కార్యనిర్వాహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు. ఈ కార్యక్రమంలో హైకోర్ట్ రిజిస్ట్రార్ జనరల్ లక్ష్మణరావు, రిజిస్ట్రార్ రామకష్ణ, ట్రస్ట్ బోర్డు సభ్యులు కట్టా సత్తయ్య, బచ్చు మాధవీకృష్ణ, అనుమోలు ఉదయలక్ష్మి పాల్గొన్నారు. గంపలగూడెంకు చెందిన శ్రావణి ఆల్కో బ్రో ప్రై లిమిటెడ్ కంపెనీకి చెందిన ఇ.చంద్రారెడ్డి దుర్గగుడికి నివేదన నిమిత్తం 2.894 కిలోల బరువు గల ఐదు వెండి గిన్నెల సెట్‌ను సోమవారం ఆలయ ఇఒ దర్భముళ్ల భ్రమరాంబని కలిసి దేవస్థానానికి విరాళంగా అందజేశారు. ఎండల తీవ్రత తగ్గి, వాతావరణం చల్లబడాలని దుర్గగుడిలో సోమవారం నుండి వరుణ జపాలు, పలు పూజలు ప్రారంభించారు. రాష్ట్ర దేవదాయ శాఖ కమిషనర్ ఎస్ సత్యనారాయణ ఆదేశాల మేరకు లోక కల్యాణం కోసం ప్రతిరోజూ దేవస్థానంలో పలు పూజలు ఈ నెలాఖరు వరకు నిర్వహించనున్నారు.

పారిశుధ్య పనుల పర్యవేక్షణ

దుర్గగుడిలో పారిశుధ్యం, చెత్త డంపింగ్ తదితర ప్రాంతాలను ఆలయ ఛైర్మన్ కర్నాటి రాంబాబు, పాలకమండలి సభ్యులు కట్టా సత్తయ్య, బచ్చు మాధవీ కష్ణ, అనుమోలు ఉదయలక్ష్మి పర్యవేక్షించారు. చెత్త డంపింగ్ ప్రదేశం, దుర్గా ఘాట్ నందు యాత్రికుల సౌకర్యార్థం నిర్మాణంలో ఉన్న దుస్తులు మార్చుకొను రూములు, తదితర పనులను పరిశీలించారు. సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. పాకర్లతో మాట్లాడి వారికి దేవస్థానం కేటాయించిన స్థలము మాత్రమే వినియోగించుకోవాలని కోరారు.

కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లకు శిక్షణ

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: ఆచరణాత్మకమైన నైపుణ్యాత్మక శిక్షణ పొందడం ద్వారా రోగులకు మెరుగైన సేవలందించి ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలలో మరింత నమ్మకాన్ని పెంచేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లకు సూచించారు. డా.వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లలో పనిచేస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లకు స్థానిక సిద్ధార్ధ మెడికల్ కళాశాలలో నిర్వహిస్తున్న నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ జిల్లాలో 23 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 257 కమ్యూనిటీ హెల్త్ వెల్‌నెస్ సెంటర్లు ద్వారా గ్రామ స్థాయి నుండి ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, హెల్త్ వెల్‌నెస్ సెంటర్ల ద్వారా 257 మంది కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు రోగులకు సేవలందించడం జరుగుతుందన్నారు. రోగులకు ప్రథమ చికిత్స అందించి ప్రాణాపాయ స్థితి నుండి రక్షిస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లను ఒక విధంగా డాక్టర్లతో సమానంగా భావించాల్సి ఉంటుందన్నారు. నర్సింగ్ విద్యను అభ్యసించి శిక్షణ పొందిన సమయంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లకు ప్రాథమిక చికిత్సపై పూర్తి అవగాహన ఉన్నప్పటికి వైద్య విధానంలో వస్తున్న నూతన పోకడల పై మరింత అవగాహన కల్పించుకుని రోగులకు చికిత్స అందించగలిగితే ఆశించిన ఫలితాలు పొందే అవకాశం ఉంటుందన్నారు. అనంతరం ప్రాథమిక చికిత్సపై అవగాహన కల్పించే బుక్‌లెట్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. యం సుహాసిని, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. బి సౌభాగ్యలక్ష్మి, సిద్ధార్ధ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా.కె. సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి : డిసిపి

ప్రజాశక్తి-విజయవాడ: ప్రజల నుంచి స్వీకరించిన వినతుల పరిష్కారానికి ఆయా పోలీస్‌స్టేషన్ల ఎస్‌హెచ్‌ఒలు చర్యలు తీసుకోవాలని రూరల్ డిసిపి వేజెండ్ల అజిత ఆదేశించారు. ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనర్ కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమం జరిగింది. బాధితుల నుండి వివిధ సమస్యలు, వినతులు, విజ్ఞప్తులకు సంబంధించి నేరుగా డిసిపి బాధితులతో మాట్లాడారు. నడవలేని వికలాంగులు, వద్దుల వద్దకు నేరుగా వెళ్లి వారి సమస్యలు గురించి అడిగి తెలుసుకుని వాటిని త్వరితగతిన పరిష్కరించాలని జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ లకు సత్వరమే చర్యలు తీసుకోవాలని డిసిపి ఆదేశించారు. వచ్చిన ఫిర్యాదుల్లో నగదు లావాదేవీలకు సంబంధించినవి 30 ఫిర్యాదులు అత్యధికంగా అందాయి. భార్యాభర్తలు, కుటుంబ కలహాలకు సంబంధించినవి 13, సివిల్ 10, వివిధ మోసాలకు సంబంధించి ఎనిమిది, స్పీడ్ అప్ ఫైర్‌కు సంబంధించి ఒకటి, ఇంటి అద్దెకు సంబంధించినవి ఒకటి, దొంగతనంకు సంబంధించి ఒకటి, ఇతర చిన్న చిన్న వివాదాలు సమస్యలు, సంఘటనలకు సంబంధించినవి 17 ఫిర్యాదులు, మొత్తం 81 ఫిర్యాదులును డిసిపి స్వయంగా స్వీకరించారు.

ఆర్ఆర్ఆర్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-విజయవాడ: ఆర్ఆర్ఆర్ (రెడ్యూస్, రీయూజ్, రీసైకిల్) సెంటర్ల వివరాలతో కూడిన పోస్టర్లను ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీరావు, జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్, అదనపు కమీషనర్ (ప్రాజెక్ట్) కె.వి.సత్యవతి ఎన్.టి.ఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలందరూ విజయవాడ ప్రాంతంలో ఉన్న ఆర్ఆర్ఆర్ సెంటర్లను వినియోగించి వారి వద్ద నిరుపయోగంగా ఉన్న దుస్తులు, పాత పుస్తకాలు మరియు ప్లాస్టిక్, పూల వ్యర్థాలను కేంద్రాల్లో అందచేసి నగరంలో ఉన్న చెత్తను తగ్గించే కార్యక్రమానికి సహకరించి, నగరం పరిశుభ్రంగా ఉండేందుకు నగర ప్రజలు తోడ్పాటునందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కె మోహన్‌కుమార్ పాల్గొన్నారు.

టెన్నిస్ ఛాంపియన్ షిప్ ప్రారంభం

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: నగరంలోని ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియంలో కృష్ణా జిల్లా టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆలిండియా జూనియర్ నేషనల్ ర్యాంకింగ్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ సోమవారం నుండి ప్రారంభమైంది. ఈటోర్నమెంట్‌కు ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ ఎస్. రామకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణా జిల్లా టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నగరంలో ర్యాంకింగ్ టెన్నిస్ టోర్నమెంట్ జరగడం అభినందనీయమని తెలిపారు. విజయవాడ నగరం క్రీడలకు ఎంతో ప్రసిద్ధి చెందిందని, ఇక్కడ నుండి ఎంతో మంది జాతీయ, అంతర్జాతీయ క్రీడల్లో చక్కగా రాణిస్తున్నారని అన్నారు. రానున్న కాలంలో మరింత మంది క్రీడాకారులు రావాలని కోరారు. ఈకార్యక్రమంలో కృష్ణాజిల్లా టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఎస్. జయదేవ్, సెక్రటరీ డాక్టర్ వై. రామ్‌కుమార్, టోర్నమెంట్ ఛైర్మన్ కె.రాధా కృష్ణమూర్తి, టోర్నమెంట్ డైరెక్టర్ ఎం.మల్లికార్జునరావు, పలువురు క్రీడాకారులు, క్రీడా ప్రతినిధులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ రామకృష్ణ

స్పందనలో ఏడు వినతులు

ప్రజాశక్తి-గంపలగూడెం: తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందనలో ఏడు అర్జీలు వచ్చినట్లు తాసిల్దార్ జి బాలకష్ణ రెడ్డి తెలిపారు. కనుమూరు నుండి కొమ్ము వరమ్మ పట్టాదారు పాస్ పుస్తకం కావాలని, అదే గ్రామం నుండి ఇమ్మడి సీతమ్మ రేషన్ కార్డు కొరకు, తలతునికిపాడు గ్రామం నుండి నల్లబోతుల ప్రభాకర్ రావు, వెంకటసుబ్బయ్య, చిన్నకృష్ణ , మేరుగు ప్రకాష్ రావులు ఉపాధి హామీ పనుల నిమిత్తం డబ్బు రాలేదని, వాటిని వెంటనే ఇప్పించాలని కోరారని, అదే విధంగా పెనుగొలనుండి దొడ్డ నాగయ్య తన ఇంటి ముందు మురుగునీరు నిలుచుందని ఆ సమస్యను పరిష్కరించాలని కోరినట్లు బాలకృష్ణారెడ్డి వివరించారు.

అన్నదానం

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ కృష్ణ బలిజనగర్‌లో శ్రీ శివ నాగేంద్ర స్వామి దేవస్థానంలో గణపతి కుమార్ల స్వామి ఆదిశేష శివలింగమూర్తి నందీశ్వర సమేత స్వామివార్ల విగ్రహ ప్రతిష్ఠ సోమవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో వచ్చిన ప్రజలకు భారీగా అన్నదానం నిర్వహించారు. మహాబలిపురం నుండి 6 అడుగుల ఎత్తైన 12 శిరస్సుల ఆదిశేషువు ప్రతిష్ఠించారు. శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి శ్రీ సీతారామచంద్ర స్వామి శాంతి కళ్యాణోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, టిడిపి నాయకులు అన్నం బుచ్చిబాబు, వీసం జగదీష్, చలమల కృష్ణ, గర్వేడి సురేష్, తోటకూర సూర్యనారాయణ పాల్గొన్నారు.

క్రీడాకారులకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి-నందిగామ: రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా గత మూడు రోజుల నుండి, నందిగామ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ పాఠశాలలో జరిగిన రాజీవ్ స్మారక క్రికెట్ టోర్నమెంట్లో విజయం సాధించిన క్రీడాకారులకు మొదటి బహుమతి రూ.15,016, రెండో బహుమతి రూ.10,016, మూడో బహుమతి రూ.7,016 అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ గొల్లా పవన్‌కుమార్, ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు బొర్రా కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

వేసవి విజ్ఞాన శిబిరం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో జగ్గయ్యపేట గ్రేడ్ 1 శాఖ గ్రంథాలయం నందు 15 వ రోజు సోమవారం ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12. గంటల వరకు వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో పుస్తక పఠనం చేయించి తదుపరి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయురాలు ప్రేమలత విద్యార్థులకు పద్యాలపోటీ, కథల పోటీలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో గ్రంథపాలకురాలు శ్రీమతి ఆలేటి ప్రభ, గ్రంథాలయ సిబ్బంది శ్యామల, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

స్పోకెన్ ఇంగ్లీషు బోధన

ప్రజాశక్తి-తిరువూరు: జెవివి ఆధ్వర్యంలో తిరువూరు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపు విజయవంతంగా జరుగుతుంది. దానిలో భాగంగా సోమవారం విద్యార్థులకు హరీష్ లెక్కల్లో డిస్టెన్స్, స్పీడ్, టైం గురించి విద్యార్థులకు ప్రాక్టికల్‌గా బోధించారు. ఉపాధ్యాయుడు చింతా అప్పారావు స్పోకెన్ ఇంగ్లీష్ క్లాస్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రం కన్వీనర్ కడిమి పాపారావు పాల్గొన్నారు.

సిపిఆర్ పద్ధతిపై అవగాహన కల్పించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ: ఆకస్మాత్తుగా గుండెపోటుకు గురైనప్పుడు ప్రాణాపాయం నుండి కాపాడేందుకు సిపిఆర్ పద్ధతి ఎంతో దోహదపడుతుందని, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రతి ఇంటిలోనూ కుటుంబసభ్యులకు సిపిఆర్ పద్ధతిపై అవగాహనా కల్పించాలని జిల్లా కలెక్టర్ డిల్లీరావు అన్నారు. గుండెపోటు నివారణా చర్యల్లో జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రూపొందించిన ఇంటింటికి సిపిఆర్ కరపత్రాన్ని సోమవారం కలెక్టర్ ఆవిష్కరించి మాట్లాడుతూ గుండె పోటుకు గురైన వారిని కుటుంబ సభ్యులు ప్రాణాలు కాపాడేందుకు ఆసుపత్రులలో చేర్పించాలనే ఆత్రుతతో ప్రథమ చికిత్స అందించకుండా సమయాన్ని వృథా చేయడం వలన అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. దీనిని నివారించేందుకు ప్రతి ఇంటిలో కుటుంబ సభ్యులకు సిపిఆర్ విధానంపై అవగాహన కల్పించేందుకు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ముందుకు రావడం అభినందనీయమన్నారు. వైద్యుల సూచనల మేరకు గుండె పోటుకు గురైన వారికి సిపిఆర్ పద్ధతిని ద్వారా ప్రథమ చికిత్స అందిచినట్లైతే నూటికి 50 నుండి 80 మందికి గుండె శ్వాస తిరిగి ప్రారంభమయ్యే అవకాశం ఉంటుందన్నారు. ప్రథమ చికిత్స అనంతరం గుండె పోటు వచ్చిన వారిని ఆసుపత్రిలో చేర్పించి మరింత మెరుగైన వైద్య సహాయం అందించి ప్రాణాలను కాపాడటంతో పాటు ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దగలుగుతామన్నారు. రానున్న ఆరు మాసాల్లో కార్డియో పల్మనరీ రిసస్సిటేషన్ విధానంపై ఇంటింటికీ అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ఛైర్మన్ డా.జి.సమరం, జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్‌కుమార్, డిఆర్వో కె.మోహన్‌కుమార్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ప్రజాశక్తి-భవానీపురం: భవానీపురం పరిధిలోని 11 కె.వి. టీచర్స్ కాలనీ ఫీడర్ లైన్ల మరమత్తులలో భాగంగా క్రింద తెలియపరచిన ప్రాంతాలలో ఈ నెల 23వ తేదీ మంగళవారం ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు భవానీపురంలోని హౌసింగ్‌బోర్డు కాలనీలోని కొంత ప్రాంతం, టీచర్స్ కాలనీవరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, విజయవాడ టౌన్ బి.వి.సుధాకర్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. కావున వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

విద్యతో ఉన్నత శిఖరాలను చేరొచ్చు

పదో తరగతి విద్యార్థులతో మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ

ప్రజాశక్తి-గుడివాడ : ఏ మనిషికైనా జీవితంలో ఉన్నత స్థితికి చేర్చేది కేవలం చదువు మాత్రమేనని, ముఖ్యంగా ప్రభుత్వ మున్సిపల్ పాఠశాల విద్యార్థులు ప్రభుత్వం ఇస్తున్న సౌకర్యాలను పూర్తిస్థాయిలో వినియోగించుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని మున్సిపల్ కమిషనర్ వి మురళీకృష్ణ పిలుపునిచ్చారు. ఎస్.టి.యు పట్టణ శాఖ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఏజెకే మున్సిపల్ హైస్కూల్లో జరిగిన ప్రభుత్వం మున్సిపల్ పాఠశాలల్లో పదవ తరగతి ప్రతిభావంతుల అభినందన ప్రోత్సాహక సభకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణ స్థాయి ప్రథమ, ద్వితీయ, తతీయ స్థాయి మార్కులు సాధించిన 6 గురు విద్యార్థులకు రూ.3000, రూ.2500, రూ.1500ల చొప్పున, 550 నుండి 579 మార్కులు సాధించిన 23 మంది విద్యార్థులకు నగదు పారితోషికాలు, కాలేజ్ బ్యాగ్‌లు, 500 నుండి 549 మార్కులు సాధించిన 27 మంది విద్యార్థులకు ఫోల్డర్ ఫైల్స్ బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఇ.వో శేఖర్ సింగ్, ఎస్.టి.యు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి చంద్రశేఖర్, రాష్ట్ర నాయకులు ఎం.వి.ఎస్.ఎస్.ప్రసాద్, గౌరీ ప్రసాద్, కొమ్ము ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి పి.ఇమ్మానుయేల్, హెచ్.ఎం.లు పి.ఎల్. నరసమాంబ, షేక్ జాన్ సాహెబ్, టి.ఎం.ఈ.రాణి, ఉమామహేశ్వరరావు, ఎస్.టి.యు. పట్టణ బాధ్యులు పి.వి.ఎస్.డి.ప్రసాద్, పరశా శ్రీను, అరవింద్, వేణు తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఆర్ఆర్ సెంటర్ ప్రారంభం

ప్రజాశక్తి-ఉయ్యూరు : నివాసాలలో నిరుపయోగంగా ఉన్నవాటిని మరొకరికి ఉపయోగ పడేలా చేయడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని ఉయ్యూరు నగరపంచాయతీ ఛైర్మన్ వి. సత్యనారా యణ అన్నారు. మేరా లైఫ్ మేరా స్వచ్ఛ షెహర్ కార్యక్రమంలో భాగంగా నగరపంచా యతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన త్రిబుల్ ఆర్ సెంటర్ను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా కమిషనర్ పి.వెంకటే శ్వరరావు మాట్లాడుతూ. రెడ్యూస్, రీసైకిల్, రీయూజ్ సెంటర్ ఏర్పాటు ద్వారా ప్రజల వద్ద నిరుపయోగంగా ఉన్న వస్తువులు, దుస్తులు సేకరించి వాటిని మరొకరికి ఉపయోగపడేలా చేయాలన్నది త్రిబుల్ ఆర్ సెంటర్ లక్ష్యమన్నారు. ప్రజలు వారి వద్దనిరుపయోగంగా ఉన్న దుస్తులు, వస్తువులు త్రిబుల్ ఆర్ సెంటర్లో అందజేయాలన్నారు.

మజ్జిగ చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-గుడివాడ : వాసవి క్లబ్ గుడివాడ ఆధ్వర్యంలో దాత బొగ్గవరపు అశోక్ కుమార్ వితరణతో స్థానిక సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద సోమవారం ఏర్పాటు చేసిన ఉచిత మజ్జిగ చలివేంద్రాన్ని సబ్ రిజిస్టర్ సీతారా మాంజనేయులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు తిరువీధి వెంకట సుబ్బారావు, ఆర్యవైశ్య ప్రముఖులు బొగ్గవరపు తిరుపతయ్య, సాంబశివరావు, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ

కార్మికులకు దుస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి శివారు రావివారిపాలెం గ్రామంలో మోపిదేవి సుబ్బారావు (రిటైర్డ్ గ్రామపంచాయతీ అటెండర్) ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన మనవడు అల్లూరి సాయి కుమార్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు 15 మందికి వారి తాత మోపిదేవి సుబ్బారావు జ్ఞాపకార్థం నూతన వస్త్రాలు ను గ్రామపంచాయతీ సర్పంచ్ నందిగం మేరీరాణి, ఉపసర్పంచ్ కోనేరు సుందర్ సింగ్, ఈవో త్రిపుర సుందరి, నందిగం అభిషేక రావు ల చేతుల మీదుగా వారికి అందించారు. మోపిదేవి గ్రామపంచాయతీ లో 36 సంవత్సరాలుగా సుదీర్ఘకాలం అటెండర్ గా పనిచేసి ఎంతోమంది సర్పంచుల వద్ద మన్ననలను పొంది మంచి పేరు తెచ్చుకున్న వ్యక్తి మోపిదేవి సుబ్బారావు అని పలువురు ప్రముఖులు కొనియాడారు. తొలుత మోపిదేవి సుబ్బారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ కమిలి త్రిపుర సుందరి, నందిగం అభిషేక రావు, కుటుంబ సభ్యులు మోపిదేవి వెంకటేశ్వరరావు, మోపిదేవి బేబీ సరోజినీ, అల్లూరి ఝాన్సీ, మాచవరపు లక్ష్మి, చాగంటిపాటి సదాలక్ష్మి, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రాధాన్యత

ప్రజాశక్తి-గన్నవరం : నాడు-నేడు పథకం కింద గన్నవరం మండలం సూరంపల్లి గ్రామ జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో నూతనంగా నిర్మిస్తున్న భవనంనకు స్లాబ్ వేయటానికి ఆగ్రామ సర్పంచ్ పులపాకా బాబురావుతో కలిసి జెడ్పిటిసి సభ్యురాలు ఎలిజా బెత్ రాణి సోమవారం కొబ్బరికాయ కొట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభివద్ది అంటేనే విద్యతోనే సాధ్యమని, దానిని పేద కుటుంబాలకు సంపూర్ణంగా అందించాలని లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాడు నేడు పథకం కింద కోట్లాది రూపాయలు ఖర్చు చేసి ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చి దిద్దుతున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు గోవిందు రాజు, పాఠశాల విద్య కమిటీ ఛైర్మన్ ఈశ్వరవు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న వేసవి శిక్షణ

పమిడిముక్కలలో...

చల్లపల్లిలో...

ప్రజాశక్తి-పెదపారుపూడి : వేసవి శిక్షణా తరగతులలో భాగంగా పెదపారుపూడి శాఖా గ్రంథాలయంలో సోమ వారం గ్రంథపాలకురాలు యలవిఐస్ లక్ష్మి ఆధ్వర్యంలో విద్యార్థులకు "విద్యార్థులు - స్వాతంత్ర్యోద్యమ మహనీయులు" అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పి.అన్నపూర్ణ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు భారతదేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల జీవిత చరిత్రను వివరించారు. తద్వారా, విద్యార్థులకు బాల్యం నుంచే దేశం పట్ల భక్తి భావం పెరుగుతుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-చల్లపల్లి : స్థానిక శాఖ గ్రంథాలయంలో సోమవారం వివిధ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులకు పుస్తక పఠనం నేర్పించారు. దేశ దేశ నాయకులు యొక్క జీవిత చరిత్ర ను వివరించారు సమాజంలో మంచి చెడు పట్ల అవగాహన కల్పించారు. జీకే క్వశ్చన్స్ అడుగుట సజనాత్మకమైన విషయాల గురించి తెలిపారు. తల్లిదండ్రులతో మాట్లాడించుట ఆటపాట టలు నేర్పుట వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రంథాలయ అభివద్ధి కమిటీ సభ్యులు పాఠకులు హాజరయ్యారు. గ్రంథాలయ అధికారి కె గణేష్ కుమార్ కార్యక్రమాలను పర్యవేక్షించారు.

ప్రజాశక్తి-పమిడిముక్కల : వేసవికాలంలో విద్యార్థులు కాలాన్ని వధా చేసుకోకుండా గ్రంథాలయాలను ఉపయో గించుకోవాలని ఆగిపర్రు గ్రంథాలయ శాఖ అధికారిణి బొబ్బ లావణ్య అన్నారు. సోమవారం పమిడిముక్కల మండలంలోని మేడూరుపాడు, కపిలేశ్వరపురం గురజాడ గ్రంథాలయ శాఖల్లో వేసవి శిక్షణా తరగతుల్లో భాగంగా విద్యార్థులకు కథలు చదవడం, పుస్తకాలు పఠనం చేయించారు. విద్యార్థుల్లో పుస్తక పఠనం ద్వారా విజ్ఞానాన్నిపొందగలుగుతారని లావణ్య అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు సుబ్బారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉయ్యూరు : విద్యాభ్యాసించే తరుణంలో ఏకాగ్రత పెంపొందించుకుని లక్ష్యాన్ని చేరుకోవచ్చని సరస భారతి స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి మాదిరాజు శివలక్ష్మి అన్నారు. స్థానిక శాఖా గ్రంథాల యంలో జరుగుతున్న వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా సోమవారం విద్యార్థులచేత ప చతంత్ర కథల పుస్తకాలు చదివించి వాటిలో తెలుసుకోవలసిన విషయాలను వివరించారు. కాలం విలువ తెలుసుకుని చదివేప్పుడు ఏకాగ్రత ఎలా పెంచుకోవాలో సూచించారు.ఈ శిబిరం లో విద్యార్థులకు ఉపయోగ పడే వివిధ అంశాలపై అవగాహన కల్పిస్తున్నట్లు గ్రంథాల య అధికారి బి.రమణి తెలిపారు.

రోగిపై వైద్యుడి దాడికి ఖండన

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో వికలాంగుడైన రోగిపై డాక్టర్ దాడి చేయటాన్ని తీవ్రంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు శీలం నారాయణరావు ఖండించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్లు రోగులకు వైద్యం చేయాలి తప్ప దౌర్జన్యం చేయకూడదని అటువంటి డాక్టర్లను ప్రభుత్వ వైద్యశాలలో కొనసాగించడం సరైనది కాదన్నారు. ప్రభుత్వ వైద్యశాలలకు పేదవారు వచ్చి వైద్యం చేయించుకుంటారని వారికి వైద్యులు సేవ చేయాలి తప్ప రౌడీయిజం చేయకూడదని సూచించారు. డాక్టర్ చర్యను సిపిఎం పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. వైద్యశాల సూపరిటెంట్ ఆ డాక్టర్ పై చర్య తీసుకోవాలని, కమిటీ కూడా ఈ సంఘటన పట్ల ప్రత్యేక దష్టి సారించాలని లేనిపక్షంలో డాక్టర్లు అంటే రోగులు భయపడే ప్రమాదం ఉందన్నారు. స్థానిక ప్రజాప్రతినిధి కూడా ఈ సంఘటనపై స్పందించి రోగిపై దాడికి పాల్పడ్డ డాక్టర్ పై చర్యలు తీసుకునే విధంగా ఆదేశించాలన్నారు. లేనిపక్షంలో రోగుల పక్షాన ఆసుపత్రి ఎదుట ధర్నా చేయవలసి ఉంటుందని నారాయణరావు హెచ్చరించారు

కొండలమ్మ హుండీ ఆదాయం రూ .30.85 లక్షలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : జిల్లాలో ప్రసిద్ధిగాంచిన వేమవరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారికి భక్తులు సమర్పించిన కానుకల హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్ బాబు తెలిపారు. 59 రోజులకు గాను హుండీలను తెరిచి లెక్కించగా రూ .30,85,439 లు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం తనిఖీ అధికారి కె శ్రీనివాసరావు, ఆలయ ఛైర్మన్ శేషం గోపి, సభ్యులు పామర్తి వెంకటస్వామి, కొమ్మనబోయిన రవిశంకర్, వల్లూరు వెంకటరావు, బ్యాంక్ అధికారులు, సేవా సమితి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వేటూరి సుందర మూర్తి చిత్రపటానికి పూలదండలు వేసి నివాళు లర్పిస్తున్న టిడిపి నాయకులు

వేటూరికి ఘన నివాళి

ప్రజాశక్తి-అవనిగడ్డ : ప్రముఖ పాటల రచయిత, కీర్తిశేషులు వేటూరి సుందర రామమూర్తి వర్ధంతిని అవనిగడ్డ గాంధీ క్షేత్రంలో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొల్లూరి వెంకటేశ్వరరావు, యాసం చిట్టిబాబు, కర్ర సుధాకర్, మాచవరపు ఆదినారాయణ పాల్గొన్నారు.

చెరుకుపల్లి జట్టు విజయకేతనం

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి జిల్లా పరిషత్ హై స్కూల్ క్రీడా ప్రాంగణంలో జరుగుతున్న ఉమ్మడి కృష్ణ, గుంటూరు జిల్లాల స్థాయిలో జరుగుతున్న క్రికెట్ పోటీలలో కోడూరు జట్టుపై చెరుకుపల్లి జట్టు జయకేతనం ఎగురవేసింది. మలిశెట్టి శ్రీనివాసరావు, కారుమూరి శివ నాగరాజు ల ఆధ్వర్యంలో టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీలలో భాగంగా సోమవారం చెరుకుపల్లి జట్టు, కోడూరు జట్టు తలపడ్డాయి. తొలుత బ్యాటింగ్ చేసిన చెరుకుపల్లి జట్టు నిర్ణీత 12 ఓవర్లకు 7 వికెట్లు కోల్పోయి 103 పరుగులు చేశారు. తరువాత బ్యాటింగ్ చేపట్టిన కోడూరు జట్టు నిర్ణీత 12 ఓవర్లకు 7 వికెట్లు కోల్పోయి, 70 పరుగులు మాత్రమే చేసింది. మూడు వికెట్లు తీసిన అమర్ కు మేన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. రంగిశెట్టి శ్రీనివాసరావు పోటీలను పర్యవేక్షించారు.

మణిపూర్‌లో శాంతి నెలకొల్పాలి

విజయవాడలో భారీ నిరసన, శాంతి ర్యాలీ

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: ఈశాన్య రాష్ట్రమైన మణిపూర్‌లో క్రైస్తవులపై దాడులు చేయడం అల్లర్లకు తెగబడటం హేయమైన చర్యఅని విజయవాడ కతోలిక పీఠం మోన్సిగ్నోర్ ఫాదర్ మువ్వల ప్రసాద్ అన్నారు. మణిపూర్‌లో రెండు తెగల మధ్య జరిగిన హింసాత్మక సంఘటనల నేపథ్యంలో సోమవారం ఉదయం నగరంలోని సెయింట్ పీటర్స్ లూథరన్ చర్చి నుండి ఏపీ ఫెడరేషన్ ఆఫ్ చర్చెస్ ఆధ్వర్యంలో వందలాది మంది క్రైస్తవులు మణిపూర్‌లో శాంతిని నెలకొల్పాలని భారీ శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఫాదర్ మువ్వల ప్రసాద్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగంలో మత స్వేచ్ఛను స్పష్టంగా పొందుపరచారని అనఅనరు. ఎవరికిష్టమైన మతం వారు స్వీకరించవచ్చునిచ ఇది రాజ్యాంగం కల్పించిన హక్కు అని స్పష్టం చేశారు. మతం పేరిట మణిపూర్‌లో మారణహోమం సృష్టించడం తగదన్నారు. మణిపూర్ బిజెపి సర్కార్‌కు క్రైస్తవుల పట్ల వివక్షత కనపరచడం తగదన్నారు. మరనాత సమాజం చైర్మన్ రెవరెంట్ ఆలూరి విశ్వప్రసాద్ మాట్లాడుతూ మణిపూర్‌లో ఈనెల 3వ తేదీన మైతీ సామాజిక వర్గం తమను ఎస్టీలో చేర్చాలని డిమాండ్ చేయడంతో కుకీ గిరిజన క్రైస్తవ తెగల మధ్య అల్లర్లు జరిగి సుమారు 60 మంది చనిపోవడంతో హింసాత్మక ఘటనలు చోటు చేసుకుని పెద్ద ఎత్తున ఆందోళనకర పరిస్థితులు మారాయన్నారు. రెవరెంట్ ఫాస్టర్ ఎస్. జయకుమార్ బాబు మాట్లాడుతూ మణిపూర్‌లో జరిగిన హింసాత్మక సంఘటనలో సుమారు 140 చర్చిలను ధ్వంసం చేయడం 23 వేల మంది ప్రజలు నిరాశ్రయులుగరనా మారడటం, 17 వందల ఇళ్లు ధ్వంసం కావడంతో భయానక పరిస్థితులు నెలకొన్నాయన్నారు. మణిపూర్ ప్రభుత్వం వెంటనే ప్రశాంత వాతావరణం కల్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆర్.సి.ఎం. బిషప్ రెవరెంట్ తెలగతోటి జోసఫ్ రాజారావు, సిఎస్ఐ బిషప్ రెవరెంట్ టి. జార్జి కొర్నేలియస్, ఏపీ మైనార్టీ డిపార్టుమెంట్ అడ్వయిజర్ ఫాదర్ మద్దు బాలస్వామి, ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఫెడరేషన్ ఆఫ్ చర్చిస్ నాయకులు రెవరెంట్ ఎస్. జయకుమార్ బాబు, స్వర్ణదీపిక ఎడిటర్ రెవరెంట్ బి. శివాజీరాజ, రెవరెంట్ నీలం ప్రవీణ్, బి.ఫిరోమిస్, ఐ.కరుణానిధి, టి.ఆనందరావు, కోరుకుంట అశోక్ పాల్గొన్నారు.

తిరుపతమ్మ ఆలయం అభివృద్ధికి చర్యలు

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు: స్థానిక శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయ అభివద్ధి తమ ధ్యేయం అని ఆలయ కార్యనిర్వహణాధికారి రమేష్ నాయుడు, చైర్మన్ చెన్న కేశవ రావు లు తెలిపారు. ఆలయ ధర్మకర్తల మండలి సమావేశం సోమవారం చైర్మన్ ఛాంబర్‌లో జరిగింది. ఈ పాలక మండలి సమావేశం లో పలు అభివద్ధి కార్యక్రమాలకు సంబంధించిన అంశాలపై చర్చించి తీర్మాణం చేశారు. అలాగే పలు అంశాలపై అధికారులతో సభ్యులు సమీక్షించారు. ఈ సమావేశంలో ధర్మకర్తలు మండలి సభ్యులు తీర్మాణం చేసిన పలు అభివద్ధి కార్యక్రమాలను పాత్రికేయులకు తెలిపారు. ముండ్ల పాడు అడ్డ రోడ్డు జాతీయ రహదారి వద్ద, చిల్ల కళ్ళు , వైరా రహదారిపై, మక్క పేట, శివపురం, స్థానిక పోలీస్ స్టేషన్ సెంటర్ నందు దాతలు సహాయ సహకారాలతో శాశ్వతమైన ఆర్చి గేట్స్ నిర్మాణం చేయడం, అన్నదాన ట్రస్ట్ ద్వారా ప్రతి శుక్రవారం 100, ఆదివారం 200 నిత్య oooo75, మందికి అన్నదానం చేయాలని తీర్మాణం చేశారు. ఇంకా పలు అంశాలపై చర్చించి తీర్మాణం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఎఇవో ఉమాపతి, అధికారులు ధర్మకర్తలు పాల్గొన్నారు. అనంతరం ఆలయ సబ్ కలెక్టర్, కార్యనిర్వహణాధికారి రమేష్ నాయుడు ఆధ్వర్యంలో అర్ అండ్ బి అధికారులు కష్ణ నాయక్, పరశు రాముడు, సురేష్ ఆలయ ఈఈ వైకుంఠరావు ఎఈ రాజు లతో కలిసి ఆర్చి గేట్స్ నిర్మాణం చేయనున్న స్థలాలను పరిశీలించారు.

చలివేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి-వన్‌టౌన్: మండుతున్న ఎండలను దష్టిలో పెట్టుకుని పాదచారుల కోసం చల్లటి మంచినీళ్ల అందజేయడం అభినందనీయమని జై భవానీ దీక్షపీఠం వ్యవస్థాపకులు మద్ది మల్లికార్జునరావు గురుభవానీ అన్నారు. సోమవారం సామారంగంచౌక్‌లోని తిరుమల సాయి బుక్ డిపో నిర్వాహకుల ఆధ్వర్యంలో అక్కడ ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తిరుమల సాయి బుక్ డిపో అధినేత బొంతు అచ్యుతరావు, బొంతు శ్రీనివాసరావు, కాకరపర్తి ప్రకాష్, వంకాయల ప్రవీణ్ కుమార్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

రూ.5 లక్షలతో అవుట్‌ఫాల్ డ్రెయిన్ పూడికతీత పనులు

53వ డివిజన్ కార్పొరేటర్ మహదేవు అప్పాజీ

ప్రజాశక్తి-వన్‌టౌన్: పశ్చిమ నియోజకవర్గంలోని 53వ డివిజన్‌లో అవుట్‌ఫాల్ డ్రైన్ కాలువల పూడికతీత పనులను వేగవంతంగా చేపట్టినట్లు స్థానిక కార్పొరేటర్ మహదేవు అప్పాజీ తెలిపారు. సుమారు రూ.5 లక్షల వ్యయంతో 53వ డివిజన్‌లోని ముఖ్యమైన అవుట్‌ఫాల్ డ్రెయిన్లు వున్న గణపతిరావు రోడ్, డ్రైన్ వీధి, బిఆర్‌పి రోడ్, సుబ్బరామయ్య వీధులలో ఉన్న కాలువలలో పూడికతీత పనులు చివరదశకు చేరుకున్నాయని కార్పొరేటర్ మహదేవు అప్పాజీ చెప్పారు. సోమవారం ఈ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అప్పాజీ మాట్లాడుతూ వర్షాకాలానికి ముందు ఈ పూడికతీత పనులు చేపట్టడం వలన వర్షాకాలంలో మురుగునీరు, వర్షపు నీరు పారుదలకు ఆటంకం లేకుండా ఉంటుందని ఈ పనులు చేపట్టుట జరిగిందన్నారు. స్థానిక ప్రజలందరూ చెత్త చెదారాలను, ఇతర వ్యర్ధ పదార్థాలను ఉదయం వచ్చే పారిశుధ్య సిబ్బందికి మాత్రమే ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ నారాయణమూర్తి, డిఈ పద్మాకర్ పనులను పర్యవేక్షించారు.

డ్రెయిన్ పూడికతీత పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ అప్పాజీ

752 మందికి అన్నదానం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలో శ్రీరాం రాజగోపాల్ అధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్లో సోమవారం 752 మందికి అన్నదానం నిర్వహించారు. శ్రీరాం మైనర్ బాబు జుయలర్స్ అధినేత శ్రీరాం వెంకటేశ్వర జయరాం, జయంతిపురంకు చెందిన బాణావతు సైదా పుట్టినరోజు సందర్భంగా అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని శ్రీరాం చిన్నబాబు, మైనేని రాధాకష్ణ, కొత్రకూటి రాఘవ, పేరం సైదేశ్వర రావు, బొందిలి బాలాజీ సింగ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఈమని నాగేశ్వరరావు (చిట్టి), షేక్ అక్బర్, షేక్ షరీఫ్, సురా సతీష్, కుంభ కోటి, మానుకొండ శ్రీనివాసరావు, సర్వేపల్లి శ్రీనివాస్, శ్రీను, నారాయణ, దుర్గ, వేట వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌టిటిపిఎస్ సిఇకి అభినందనలు

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: డాక్టర్ ఎన్‌టిటిపిఎస్ నూతన చీఫ్ ఇంజనీర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన నవీన్ గౌతమ్ సోమవారం ఆంధ్రప్రదేశ్ పవర్ ఎంప్లాయిస్ యూనియన్ హెచ్129 ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ వర్కర్స్ యూనియన్ ఎఫ్ 2306 ఆధ్వర్యంలో చీఫ్ ఇంజనీర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఉద్యోగుల సమస్యలపై కార్మిక సమస్యలపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు మోదుగు మోహన్ రావు పాల ప్రసాదరావు ఎం రవీంద్ర కుమార్ విశౌరి ఎస్ అజయ్ కుమార్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు చంద్రశేఖర్ ఎస్ కే బాజీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో కెడిసిసి బ్యాంకు మేనేజర్ మృతి

ప్రజాశక్తి-వత్సవాయి

నిద్రమత్తు ఒక నిండు ప్రాణాన్ని బలిగొంది. సోమవారం వత్సవాయి మండలం గట్టు భీమవరం గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కేడీసీసీ బ్యాంకు మేనేజర్ రామన్ అక్కడికక్కడే మృతిచెందాడు. హైదరాబాద్ నుండి విజయవాడ వెళ్తున్న కారు వత్సవాయి మండలం గట్టు భీమవరం వచ్చే సరికి డ్రైవర్ నిద్రలోకి జారుకోవడంతో ఎడమవైపు వెళుతున్న కారు ఒక్కసారిగా డివైడర్ ఢీకొని అవతలకి దూకి మరో కారును ఢీకొట్టడంతో రెండు కార్లు ముందు భాగం నుజ్జునుజ్జు అయ్యాయి. అదే సమయంలో విజయవాడ నుండి వత్సవాయి కేడీసీసీ బ్యాంకులో మేనేజర్గా విధులు నిర్వహిస్తున్న రామన్ అనే వ్యక్తి తన డ్రైవర్‌తో కలిసి వత్సవాయి బయలుదేరాడు. ఎవరు ఊహించిన విధంగా ఎడమవైపు వెళుతున్న కారు, డివైడర్ అవతలకు దూసుకుపోయి రామన్ కారును ఢీకొనడంతో డోర్లు తెరుచుకొని బలంగా రోడ్డుపై పడడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. డ్రైవర్‌కు బలమైన గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న వత్సవాయి ఎస్సై అభిమన్య హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని గాయాలైన ఇద్దరిని 108 ద్వారా ఆస్పత్రికి తరలించారు. మృతిచెందిన రామన్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు వత్సవాయి ఎస్సై అభిమన్య తెలిపారు.

ఆంగ్ల బోధనలో దిట్ట అప్పారావు

ప్రజాశక్తి-తిరువూరు: ఆయన ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు. 10వ తరగతిలో వివిధ సబ్జెక్టులలో చాలామంది విద్యార్థులు ఫెయిల్ అవుతుంటారు. కానీ ఇంగ్లీష్ సబ్జెక్టులో నూటికి నూరు శాతం మంది పాస్ అవటం అంటే ఆ ఉపాధ్యాయుడు తన వత్తి పట్ల ఎంత విధేయత కనబరుస్తున్నారో అర్థమవుతుంది. ఇది కూడా ఈ ఏడాది ఫలితాల్లో కాదండోయ్. వరుసగా 12 సంవత్స రాలు నుండి అంటే ఆశ్చర్యం ఉంది కదూ. అయితే ఆయన గురించి తెలుసుకోవాల్సిందే. అతని పేరు చింతా అప్పారావు. గంపలగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్లభాష ఉపాధ్యాయుడుగా 2010 సంవత్సరం నుండి పనిచేస్తున్నారు. అప్పటి నుండి ఇప్పటి వరకు 2023 వరకు వరుసగా తాను బోదిస్తున్న అన్ని పాఠశాలలో పదవ తరగతి ఇంగ్లీష్ సబ్జెక్టులో నూరు శాతం ఉత్తీర్ణత సాధిస్తున్నారంటే విధులు పట్ల ఆయనకున్న కర్తవ్యం ఎలాంటి దో అర్థమవుతుంది. 2010లో ఆయన ఇంగ్లీష్ ఉపాధ్యాయుడుగా నియమితులై ఎ.కొండూరు మండలంలోని కంభంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో 2015 వరకు పనిచేశారు. 2015 నుండి 2021 వరకు ఏ.కొండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేసి రెండు పాఠశాలల్లో తన

ఇంగ్లీష్ సబ్జెక్టులో వంద శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించటం విశేషం. అక్కడ నుండి 2021లో బదిలీపై గంపలగుడెం పాఠశాలకు వచ్చి అదే ఉత్తీర్ణత పరంపరాన్ని అప్పారావు కొనసాగించటం విశేషం. గ్రామీణ విద్యార్థులకు సులభమైన రీతిలో ఆంగ్లంను బోదించటమే ఈవిజయానికి కారణమని అప్పారావు అన్నారు. తీసుకుంటున్న ప్రభుత్వ వేతనానికి న్యాయం చేయాలనే ప్రధాన లక్ష్యంతో అర్థమయ్యే రీతిలో విద్యార్థులకు ఇంగ్లీష్ ను బోధిస్తున్నానని ఆయన చెప్పారు. తాను ప్రభుత్వ పాఠ శాలల్లోనే కష్టపడి తెలుగు మీడియంలో చదివానని, అయినా ఇంగ్లీష్ భాషపై పట్టుసాధించి అదే భాషలో బోధించే ప్రభుత్వ ఉద్యోగం రావటంతో పేద విద్యార్థులకు సేవ చేసేభాగ్యం లభించిందని అప్పారావు వెల్లడించారు.

విద్యార్థి సంపూర్ణ వికాసానికి చిరునామా

నారాయణ ఆంగ్లో వేదిక్ స్కూల్

ప్రజాశక్తి-నందిగామ

సకల సౌకర్యాలతో మీ పిల్లల సంపూర్ణ వికాసానికి సహజ చిరునామా నారాయణ ఆంగ్లో వేదిక్ స్కూల్ అని నందిగామ నారాయణ ఆంగ్లో వేదిక్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎస్.వీరేశ్ కుమార్ పేర్కొన్నారు. ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యార్థులను ఎటువంటి శారీరిక మానసిక ఇబ్బంది కలిగించకుండా నైతిక విలువలు పాటిస్తూ నాణ్యమైన, మన్నెకైనా విద్యను అందిస్తున్నామని తెలిపారు. నర్సరీ నుండి పదవ తరగతి వరకు ఇంగ్లీష్, తెలుగు మీడియం విద్యాబోధన గత దశాబ్ద కాలం నుండి బోధిస్తున్నామని పేర్కొన్నారు. సిబిఎస్ విద్యా విధానం బోధిస్తూ, ప్రతి విద్యార్థి పట్ల క్రమశిక్షణ , పర్యవేక్షణ చేస్తూ వారికి మంచి అలవాట్లు నేర్పిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతిరోజు ప్రార్థన, మెడిటేషన్, యోగ, విశాలమైన గ్రంథాలయం, ఆటల పోటీలు తో పాటు కాంపిటేటివ్ ఎగ్జామ్స్ ప్రిపేర్ అయ్యే విధంగా మంచి ట్రైనింగ్ అందిస్తున్నామని చెప్పారు. ప్రతివారం వీక్లీ టెస్టులు నిర్వహిస్తున్నామని చెప్పారు. అనుభవం, విజ్ఞానం కలిగిన అధ్యాపకులచే విద్య బోధిస్తున్నామ,ని ప్రతి తరగతి గది నందు సీసీ కెమెరాలు

పర్యవేక్షణ, నిఘా విభాగంలో విద్యార్థులకు క్వాలిటీ ఎడ్యుకేషన్ చెప్తున్నామని పేర్కొన్నారు. నర్సరీ విద్యార్థి దశ నుండే సీబీఎస్ఇ, ఐఐటీ సిలబస్ ప్రత్యేకంగా బోధిస్తున్నామని చెప్పారు. విద్యతో పాటు విద్యార్థులకు సాంస్కతిక, సజనాత్మక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేకంగా తరగతులు నిర్వహించి నాణ్యమైన విద్య అందరికీ అందే విధంగా తమ పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఎంతో కషి చేస్తున్నారని తెలిపారు. పదో తరగతిలో 2022-23 సంవత్సరానికి తమ పాఠశాల విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో విజయ దుందుభి మోగించారని పేర్కొన్నారు. ఎస్.భాగ్యలక్ష్మి 578, టీవీవిఎస్ లాస్య ప్రియ 577, టి లక్ష్మి తీర్థి 570, ఎ.వర్షిని 564 మార్కులు సాధించి నందిగామ టౌన్ టాపర్స్‌గా నిలిచారని పేర్కొన్నారు.

కొనసాగుతున్న మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-చల్లపల్లి : స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యకర్తలు, ఎస్.ఆర్.వై.యస్.పి జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న ఉచిత మజ్జిగ పంపిణీ కొన సాగుతుంది. మజ్జిగ పంపిణీ కార్యక్రమం సోమవారంతో 43వ రోజుకు చేరుకుంది. సర్పంచ్ పైడిపాముల కష్ణకుమారి, ప్రాతూరి ఉదయ శంకర శాస్త్రి, బిడిఆర్.ప్రసాద్, నడకుదురు లీలా బ్రహ్మేంద్ర, వాసిరెడ్డి రాకేష్, బళ్ళా మధుసూదనరావు, కొండేటి భాస్కరరావు, అనీల్ కుమార్, పాగోలు దుర్గా ప్రసాద్, గొరిపర్తి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. విఘ్నేశ్వర టాక్సీ వాలా అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బందరు రోడ్ సపటలమ్మ గుడి సమీపంలో మజ్జిగ పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలోచల్లపల్లి మండలం చల్లపల్లి గ్రామంలోని చల్లపల్లి కార్ ఓనర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు గంజాల రాధా కార్యదర్శి బొందలపాటి సూరిబాబు మాజీ అధ్యక్షులు నర్రా సురేంద్ర, కార్ ఓనర్స్ అండ్ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన సిఎం

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా)

రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్రెడ్డి సోమవారం మచిలీపట్నం పోర్టు నిర్మాణ పనులకు ప్రారంభోత్సవ కార్యక్రమాలను ముగించుకుని మచిలీపట్నం పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ నుంచి తాడేపల్లికి తిరుగు ప్రయాణం అయ్యే క్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఆర్జీదారుల నుంచి ఆయన స్వయంగా అర్జీలను స్వీకరించారు. సమర్పించిన అర్జీలపై తగిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి జిల్లా కలెక్టరు పి. రాజాబాబును ఆదేశించారు.

– బ్యాంకు రుణంతో రుణంతో పాటు ఆర్థిక సహాయం కల్పించాలని తెనాలి. చిన్నరావూరు గ్రామానికి చెందిన కొర్ర కల్పనాబాయ్ అర్జీ సమర్పించారు.

– తన సోదరునికి క్యాన్సర్ చికిత్స కోసం ఆర్థిక సహాయం కోరుతూ కర్నూలు వెంకటరమణ కాలనీకి చెందిన కవలకుంట్ల ప్రవీణ్ కుమార్ ఆర్టీ సమర్పించారు.

– డిఎస్సి 1998 అర్హత సాధించిన టీచర్ల ఎంపికకు సంబంధించి తగిన చర్యలను తీసుకోవాలని భైరవకోన శ్రీనివాసరావు .అర్జీ సమర్పించారు.

– కాంట్రాక్టు పద్ధతిపై పని చేస్తున్న స్టాఫ్ నర్సుల సర్వీసులను క్రమబద్ధీకరణ చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సెస్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు అర్జీ సమర్పించారు.

– ఆర్థిక సాయం కోరుతూ ఏలూరు జిల్లా భీమడోలు హలసనపల్లికి చెందిన కోలా సత్యన్నారాయణ ఆర్జీ అందజేశారు.

– మచిలీపట్నం వజ్రగూడెంకు చెందిన జివివ్వి చంద్రబాబు తాను క్యాన్సర్ వ్యాధిగ్రస్తుడని, ఒక కిడ్నీ తొలగించడం జరిగిందని ఆర్థిక సహాయం అందించాలని అర్జీ ఇచ్చారు.

ముఖ్యమంత్రికి సమర్పించిన అర్జీలపై నిబంధనల మేరకు తగిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు ఈ సందర్భంగా తెలిపారు.

ముఖ్యమంత్రికి వీడ్కోలు పలికిన మంత్రులు, ఎమ్మెల్యేలు

ముఖ్య మంత్రి వైయస్ జనన్మోహన్ రెడ్డి సోమవారం జిల్లా పర్యటన ముగించుకుని మధ్యాహ్నం 1.30 గంటలకు మచిలీపట్నం పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ నుంచి తాడేపల్లికి పయనమైయ్యారు. ముఖ్యమంత్రికి రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక యువజనాభివద్ధిశాఖ, జిల్లా ఇన్చార్జి మంత్రి ఆర్కే రోజా, రాష్ట్ర గహనిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్, మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని. బాలశౌరి, శాసన సభ్యులు పేర్ని వెంకట్రామయ్య (నాని), కొడాలి శ్రీవెంకటేశ్వరావు (నాని), కొలుసు పార్థసారిధి, కైలే అనిల్ కుమార్, జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు, జాయింట్ కలెక్టర్ డా. అపరాజిత సింగ్, జిల్లా ఎస్పీ పి. జాషువా తదితర ప్రజాప్రతినిధులు ఘనంగా వీడ్కోలు పలికారు.

టిడ్కో గృహాలు రానివారికి నగదు తిరిగి అందజేత

ప్రజాశక్తి-గుడివాడ : గతంలో టిడ్కో గహాలకు నగదు చెల్లించి, అర్జీ పెట్టుకొని కొన్ని అనివార్య కారణాలవలన మంజూరు కానివారికి తిరిగి లబ్ధిదారులకు నగదును అందించే ఏర్పాట్లు చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ మురళీకష్ణ తెలిపారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కొన్ని కారణాలవల్ల కొంతమందికి ఇల్లు రాలేదని అటువంటివారు కట్టిన డీడీల నగదు వెనక్కి ఇవ్వాలని లిఖితపూర్వకంగా కోరడంతో వారికి నగదు చెల్లించాలని టిడ్కో ఎం.డికి తెలిపామన్నారు. డీడీలు తీసుకుంటే లబ్ధిదారులు సంబంధిత సచివాలయంలో డిడిల జిరాక్సు, వివరాలను అందిస్తే వారికి త్వరలోనే నగదు తిరిగి ఇవ్వడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ స్పష్టం చేశారు.

విద్యార్థులను అభినందిస్తున్న ఆళ్ల వెంకట గోపాల కృష్ణారావు

మెరిట్ విద్యార్థులకు పురస్కారాలు

ప్రజాశక్తి-గన్నవరం : బాపులపాడు మండలం రంగన్నగూడెం గ్రామంలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం లో 978/1000 మార్కులు సాధించిన పుట్టి భవాని, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో 453/470 మార్కులు సాధించిన గొరిపర్తి భువనేశ్వరి ఇద్దరు విద్యార్థులకు నగదు బహుమతి సోమవారం అందించారు. రంగన్నగూడెం గ్రామానికి చెందిన తుమ్మల రామకష్ణ, తుమ్మల భవాని దంపతులు బెంగళూరు కేంద్రంగా నిర్వహిస్తున్న మేక్ ఏ చేంజ్ ట్రస్ట్ ద్వారా గ్రామ ప్రముఖులు, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు చేతుల మీదుగా ఒక్కొక్కరికి మెరిట్ మెమొంటోలు 2,116 రూపాయలు నగదు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో మేక్ ఎ చేంజ్ ట్రస్ట్ నిర్వాహకురాలు తుమ్మల అనిత, ఎంపిటీసీ సభ్యులు పుసులూరు లక్ష్మీనారాయణ, పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి జగన్ బందరు పర్యటన దృశ్యమాలిక

స్వాగతం పలుకుతున్న కృష్ణాజిల్లా కలెక్టర్ పి.రాజాబాబు

స్వాగతం పలుకుతున్న జెడ్పి చైర్‌పర్సన్ హారిక

సముద్రం వెంబడి బండరాళ్ల డంపింగ్

స్వాగతం పలుకుతున్న ఎస్‌పి జాషువా

స్వాగతం పలుకుతున్న మచిలీపట్నం ఎంఎల్ఎ పేర్ని నాని

స్వాగతం పలుకుతున్న మంత్రి జోగి రమేష్

ప్రజలకు నమస్కరిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి

రోడ్డ వెంబడి ఏర్పాటు చేసిన కటౌట్లు

మొదటి పేజీ తరువాయి

పోర్టు పనులకు జెండా ఊపి ప్రారంభిస్తున్న సిఎం జగన్మోహనరెడ్డి

పోర్టు పనులకు సిఎం శ్రీకారం

చరిత్ర ఉందన్నారు. ఆంధ్రను పాలించిన శాతవాహనుల కాలంలో ఇక్కడి నుండే గ్రీకు రోమన్ దేశాలకు ఎగుమతులు దిగుమతులు జరిగినట్లు చరిత్ర చెబుతోంన్నారు 16వ శతాబ్దంలోనే రెండు లక్షల జనాభా కలిగి దేశంలో మూడో పెద్ద పురపాలికగా వర్తక వాణిజ్య నగరంగా పేరు పొందిందన్నారు ఇంతటి వైభవంతో వెలుగొందిన మచిలీపట్నం కాలక్రమంలో ప్రాధాన్యత కోల్పోయిందని, ఉపాధి అవకాశాలు లేక వలసల కారణంగా దేశంలో జనాభా తగ్గుతున్న నగరాల్లో చేరిందన్నారు. ఈ ప్రాంతానికి పూర్వ వైభవం తేవాలని సంకల్పంతో ముఖ్యమంత్రి సుమారు 11,464 కోట్ల వ్యయంతో 16 బెర్తులు నిర్మించి 116 మెట్రిక్ టన్నుల వార్షిక సామర్థ్యంతో రెండు దశల్లో ఈ పోర్టు నిర్మాణానికి పూనుకున్నారని, తొలి దశలో సుమారు రూ.5,156 కోట్ల వ్యయంతో నాలుగు బెర్తుల నిర్మాణం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి ప్రారంభించిన పోర్టు అభివద్ధి పనుల వల్ల 25 వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తుందన్నారు. అలాగే రూ.422 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఫిషింగ్ హార్బర్ వల్ల 550 ఫిష్ బోట్లకు బెర్తుల సౌకర్యం కలుగుతుందని, దీంతో ఈ ప్రాంత మత్స్యకారులకు మెరుగైన ఆదాయం లభిస్తుందని తెలిపారు. అదేవిధంగా రూ.550 కోట్ల వ్యయంతో మెడికల్ కాలేజీ నిర్మాణ పనులు పూర్తికావచ్చాయని పేర్కొన్నారు. వీటన్నింటి వల్ల ముఖ్యమంత్రి సంకల్పించిన మౌలిక వసతులు అభివద్ధి చెంది మచిలీపట్నానికి పూర్వ వైభవం వస్తుందన్నారు. ఈ ప్రాంతంలో ఎన్నో అనుబంధ పరిశ్రమలు, పోర్టు ఆధారిత పరిశ్రమలు ఏర్పాటై కష్ణాజిల్లా ఊహించిన విధంగా అభివద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక యువజన సర్వీసుల శాఖామంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి ఆర్కే రోజా, రాష్ట్ర పరిశ్రమల శాఖామంత్రి గుడివాడ అమర్నాథ్, రాష్ట్ర గహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్, రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ ఎం విక్టర్ ప్రసాద్, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ వైస్ చైర్మన్ ఎంవిఎస్ నాగిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పాల హారిక, నగర మేయర్ మోక వెంకటేశ్వరమ్మ, ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను, రాజ్యసభ సభ్యులు అయోధ్య రామయ్య, ఎంఎల్‌సిలు తలశిల రఘురాం, టి కల్పలత, జయమంగళ వెంకటరమణ, మాజీ మంత్రి, గుడివాడ ఎంఎల్‌ఎ కొడాలి నాని, పెనమలూరు, పామర్రు, అవనిగడడ్డ, గన్నవరం, నందిగామ, మైలవరం, తిరువూరు, కైకలూరు, నూజివీడు శాసనసభ్యులు కొలుసు పార్థసారథి, కైలే అనిల్ కుమార్, సింహాద్రి రమేష్ బాబు, వల్లభనేని వంశీ మోహన్, మొండితోక జగన్మోహనరావు, వసంత కష్ణ ప్రసాద్, రక్షణ నిధి, దూలం నాగేశ్వరరావు, మేక వెంకట ప్రతాప్ అప్పారావు, ఏపీ మ్యారీ టైం బోర్డు చైర్మన్ కే.వెంకటరెడ్డి, ఆర్టీసీ జోనల్ చైర్పర్సన్ తాతినేని పద్మావతి, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ జమలపూర్ణమ్మ, ముడా చైర్పర్సన్ బి.వి. కే.ఎన్.ఎల్. భవాని, నగర డిప్యూటీ మేయర్లు తంటిపూడి కవిత, లంకా సూరిబాబు, పరిశ్రమల శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.కరికాల వల్లవన్, ఏపీ మ్యారీ టైం బోర్డ్ ముఖ్య కార్య నిర్వాహక అధికారి కే. ప్రవీణ్ కుమార్, జిల్లా ఎస్పీ పి జాషువా, జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, మచిలీపట్నం పోర్టు డెవలప్మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వై.విద్యాశంకర్, వివిధ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

బందరుకు సిఎం వరాలు

మచిలీపట్నం-గుడివాడ రైల్వే లైను ఆర్‌వోబి నిర్మాణానికి రూ.25 కోట్లు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. ఆరు కమ్యూనిటీ హాళ్లకు రూ.3 కోట్లు, అంబేద్కర్ భవన్ ఆధునీకరణకు రూ.5 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. బందరు మండలంలోని 12 గ్రామాలకు సంబంధించి పేద రైతుల స్వాధీనంలో ఉన్న 12,615 ఎకరాల భూములకు పట్టాలు ఇచ్చేందుకు ఎంజాయ్‌మెంట్ సర్వే పూర్తి చేసి వివాదాన్ని పరిష్కరించాలని కలెక్టర్‌కు సభావేదిక పైనుంచే ఆదేశాలు జారీ చేశారు. అర్హులైన వారిని గుర్తించి త్వరలోనే ప్రభుత్వం ఇవ్వబోయే ఎస్సైన్డ్, లంక భూములతోపాటు పట్టాలిచ్చే కార్యక్రమం చేపడతామని సిఎం చెప్పారు.

రాజకీయాల నుంచి రిటైర్ అవుతున్నా : ఎంఎల్‌ఎ పేర్ని నాని

మరోసారి జగన్‌తో వేదిక పంచుకునే అవకాశం తనకు దక్కుతుందో

ప్రజలకు అభివాదం చేస్తున్న సిఎం జగన్మోహనరెడ్డి

లేదోనని మాజీ మంత్రి, మచిలీపట్నం ఎమ్మెల్యే పేర్ని వెంకట్రామయ్య (నాని) సందేహం వ్యక్తం చేశారు. తాను రాజకీయాల నుండి రిటైరవుతున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి సమక్షంలోనే ఆయన ఈ విధంగా వ్యాఖ్యానించారు. పేర్ని మాట్లాడుతూ మచిలీపట్నం పోర్టు అభివృద్ధికి శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బందరు ప్రజల గుండెల్లో ఉండిపోతారని అన్నారు. పాదయాత్ర సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటున్నారని గుర్తుచేశారు. బందరు పోర్టు ముందుకు వెళ్లకుండా చంద్రబాబు కోర్టులకు వెళ్లారని విమర్శించారు. చంద్రబాబు ఓడిపోవడం వల్లే బందరు పోర్టుకు అనుమతులు వచ్చాయన్నారు. బందరు అభివృద్ధికి సిఎం జగన్ ఎంతో ప్రాధాన్యత ఇచ్చారన్నారు. ఫిషింగ్ హార్బర్, మెడికల్ కళాశాల నిర్మాణమే ఇందుకు నిదర్శనమన్నారు. బందరు నియోజకవర్గంలో సిఎం జగన్ 450 ఎకరాలు భూమిని కొనుగోలు చేసి 25,090 మంది పేదలకు పంపిణీ చేశారన్నారు. రోల్డ్‌గోల్డ్ పరిశ్రమలకు నీటిని, విద్యుత్ రాయితీని ఇచ్చారన్నారు. విజయవాడకు పరిమితమైన జిల్లా కార్యాలయాలు జిల్లాల పునర్విభజనతో కృష్ణాజిల్లా కేంద్రం మచిలీపట్నం వచ్చాయన్నారు. కార్యాలయాన్నీ కళకళలాడుతున్నాయన్నారు.

జగన్ పాలనలో అభివృద్ధి : ఎంపి బాలశౌరి

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి...అభివృద్ధిని మాటల్లో కాకుండా చేతల్లో చేసి చూపుతున్నారని బందరు ఎంపి బాలశౌరి అన్నారు. పోర్టుల వల్లే ముంబయి, చైన్నై అభివృద్ధి చెందాయన్నారు. మచిలీపట్నం పోర్టు ఈ దేశ చిత్రపటంలో మంచి పోర్టుగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ పోర్టుకు సమీపంలో ఉన్న సాల్ట్ భూముల్లో పరిశ్రమలు పెడితే యువతకు ఉద్యోగాలు వస్తాయన్నారు. పోర్టు పూర్తయ్యే నాటికి బందరు పరిసరాల్లో మంచి రహదారులు ఏర్పాటవుతాయన్నారు. దివిసీమ ప్రజానీకం చిరకాల కోరిక మచిలీపట్నం - రేపల్లె రైల్వే లైన్‌ను పిఎం గతిశక్తి స్కీం ద్వారా పోర్టు ప్రాజెక్టుకు కలిపితే ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. తెనాలి ఎంపిగా గతంలో పులిచింతల ప్రాజెక్టు ప్రారంభోత్సవంలో, బందరు ఎంపిగా ఇప్పుడు మచిలీపట్నం పోర్టు నిర్మాణ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో తాను భాగస్వామిగా ఉండటం ఆనందంగా ఉందన్నారు.

సిపిఎం నేతల ముందస్తు అరెస్టు

అరెస్టు చేయడాన్ని ఆ పార్టీ కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు తీవ్రంగా ఖండించారు. ఎటువంటి నిరసనలకూ పిలుపు ఇవ్వనప్పటికీ ఎందుకు ముందస్తుగా అరెస్టు చేశారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇటువంటి అరెస్టులు అప్రజాస్వామికమన్నారు. ముఖ్యమంత్రి చేతుల మీదుగా పోర్టు పనులను ప్రారంభించడాన్ని తాము స్వాగతించామని గుర్తుచేశారు. గతంలో మచిలీపట్నం పోర్టు నిర్మాణాన్ని గోగులేరుకు తరలించిన సందర్భంలో తమ పార్టీ ప్రజాసంఘాలను కలుపుకొని అనేక ఉద్యమాలు, ఆందోళనలు నిర్వహించిందని, ఏడురోజులపాటు నిరవధిక నిరాహార దీక్షలు చేశామని గుర్తు చేశారు. ప్రస్తుతం బందరు ఎంఎల్‌ఎగా ఉన్న పేర్ని నాని అప్పుడు నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారని తెలిపారు. మచిలీపట్నం పోర్టు నిర్మాణంతో కష్ణా జిల్లాతోపాటు బందరు ప్రాంతం అభివద్ధి చెందుతుందని తెలిపారు.

తేలప్రోలులో విషాదఛాయలు

కుటుంబం భాను రేఖను కోల్పోయింది. పోస్టుమార్టం అనంతరం ఇన్ఫోసిస్ కంపెనీ ద్వారా భాను రేఖ భౌతికకాయాన్ని స్వగ్రామమైన తేలప్రోలుకు తీసుకువస్తున్నారని బంధువులు తెలిపారు.

వివరాల్లోకి వెళితే...బెంగళూరు మహానగరాన్ని అకాల వర్షం ముంచెత్తింది. ఆదివారం మధ్యాహ్నం భారీ ఈదురుగాలులతో కూడిన కుండపోత వర్షం కురిసింది. దీంతో రహదారులన్నీ జలమయమయ్యాయి. కొన్ని చోట్ల వడగండ్ల వాన కురిసింది. భారీగా గాలులు వీయడం వల్ల పెద్ద పెద్ద వక్షాలు నేలకొరిగాయి. దీంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. కేఆర్ సర్కిల్ అండర్ పాస్‌లో కారు చిక్కుకొని ఆంధ్రప్రదేశ్‌కు చెందిన గన్నవరం నియోజకవర్గం ఉంగుటూరు మండలం తేలప్రోలుకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ బత్తుల భానురేఖ ప్రాణాలు కోల్పోయారు.

అండర్ పాస్‌లో చిక్కుకొని....

బెంగళూరు నగరంలో కురిసిన భారీ వర్షానికి కేఆర్ సర్కిల్ వద్ద అండర్‌పాస్‌లోకి పెద్దఎత్తున వరద నీరు చేరడంతో కారు చిక్కుకుపోయింది. అందులో ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు ప్రయాణిస్తుండగా.. స్థానికులు నలుగురిని బయటకి తీశారు. అందులో భానురేఖ పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో చికిత్స నిమిత్తం దగ్గర్లోని ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆమె మతి చెందారు. మిగతా ఇద్దరిని అతికష్టం మీద బయటకు తీశారు. వీరంతా ఏపీకి చెందిన వారిగా గుర్తించారు. విహారయాత్ర కోసం అక్కడికి వెళ్లినట్లు తెలుస్తోంది. కొత్తవారు కావడంతో అక్కడి పరిస్థితులను అంచనా వేయలేకపోయారు. అండర్ పాస్‌లో కొంతదూరం వెళ్లేసరికి కారు పూర్తిగా మునిగిపోయింది. ప్రాణభయంతో వారంతా బయటకు వచ్చేశారు. కానీ, అప్పటికే పీకల్లోతు నీటిలోకి వెళ్లిపోవడంతో కాపాడాలంటూ కేకలు వేశారు. గమనించిన స్థానికులు నలుగురిని బయటకి తీశారు. మరో ఇద్దరిని తేవడం కష్టంగా మారడంతో గజఈతగాళ్లను రప్పించి అండర్‌పాస్ నుండి బయటకు తీసుకొచ్చారు.

నగరాభివృద్ధిని విస్మరించిన సిఎం

(మొదటి పేజీ తరువాయి)

ఐక్య ఉద్యమం నిర్వహిస్తామని తెలిపారు. నగరంలో ట్రాఫిక్ అస్తవ్యస్తంగా మారిందన్నారు. నగర అభివద్ధి ప్రణాళికలపై ప్రభుత్వానికి, నగరపాలక సంస్థకు చిత్తశుద్ధి లేదన్నారు.లక్షలాదిమంది ప్రజలు ట్రాఫిక్ సమస్యలతో నరకయాతన అనుభవిస్తున్నారని తెలిపారు. 25 ఏళ్ల గడిచినా అజిత్ సింగ్ నగర్ రెండో ఫ్లైఓవర్ బ్రిడ్జికి రూపకల్పన కూడా జరగలేదని, అండర్ పాస్ ట్రాఫిక్ నిలిపివేశారని, రాజరాజేశ్వరి పేట రైల్వే ట్రాక్ వద్ద ట్రాఫిక్ ఆగిపోయిందని, వాంబే కాలనీ రైల్వే బ్రిడ్జి ఊసేలేదన్నారు. గుణదల ఫ్లైఓవర్‌కు శంకుస్థాపన జరిగి 13 ఏళ్లు గడిచినా నిర్మాణం పూర్తికాలేదన్నారు. పాత బ్రిడ్జిలు దెబ్బతిని ప్రజల ప్రాణాలకు ముప్పు ఉన్నా పట్టించుకున్న నాధుడు లేడన్నారు. మధురానగర్ రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం ప్రారంభించి ఆరేళ్లయిందని, పనులు నిలిచిపోయాయని అన్నారు. ప్రతిపాదన దశలలో ఉన్న ఎన్నో బ్రిడ్జిలు పట్టించుకునే నాధుడు లేడని పేర్కొన్నారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ అష్టదిగ్బంధనంలో అజిత్ సింగ్ నగర్, పాయకాపురం ప్రాంత ప్రజలు ఉన్నారని తెలిపారు. అయితే అధికార పార్టీ ప్రజాప్రతినిధులు మొద్దు నిద్రలో ఉన్నారని విమర్శించారు. ఈ సమస్యలపై, అభివద్ధిపై దష్టి పెట్టాల్సిన పాలకులు, పోలీసులు రవాణా శాఖ ద్వారా కేసులు నమోదు చేసి జరిమానాలు వసూలు చేసే పనిలో మునిగితేలుతున్నారని అన్నారు. తాజాగా రైల్వే పోలీసులు సైతం వాంబే కాలనీ వద్ద రైల్వే ట్రాక్ దాటుతున్న వారిపై రూ.500 నుండి రూ.1000 వరకూ జరిమానాలు విధించడం దారుణమన్నారు. రైల్వే కోర్టుల చుట్టూ తిప్పి ప్రజలను వేధిస్తున్నారని, జైలుకు పంపుతామని బెదిరిస్తున్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నగరాభివద్ధిని పూర్తిగా విస్మరించాయన్నారు. గత టిడిపి పాలనలోనూ బ్రిడ్జిల నిర్మాణంపై దష్టి సారించలేదన్నారు. కార్పొరేషన్‌లో వామపక్షాలు అధికారంలో ఉన్నప్పుడు అజిత్ సింగ్ నగర్ ఫ్లై ఓవర్ ప్రతిపాదన పంపి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి దానిని నిర్మించినట్లు గుర్తుచేశారు. ఆనాడే బుడమేరుపై రెండో వంతెన నిర్మాణం జరిగిందన్నారు. 25 ఏళ్లయినా మరో బ్రిడ్జికి ప్రతిపాదనలు కూడా పాలకుల రూపొందించకపోవటం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు మొద్దు నిద్ర వీడాలన్నారు. మీడియా సమావేశంలో సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి బి.రమణరావు, నాయకులు కే.దుర్గారావు, సిహెచ్.శ్రీనివాస్, ఎస్.కె. పీర్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల నియంత్రణకు చర్యలు

ప్రజాశక్తి-విజయవాడ : పటమట పోలీస్ స్టేషన్ పరిధిలోని నిడమానూరు నారాయణ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మానవ అక్రమ రవాణా, సోషల్ మీడియా ద్వారా సైబర్ నేరాలు జరుగతున్న తీరుపై అవగాహన కార్యక్రమం జరిగింది. వీటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీసు అధికారులు వివరించారు. పోక్సో యాక్ట్, డైయల్ 100, 112 , దిశ యాప్ వలన కలిగే ఉపయోగాలు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ , ఎల్.హెచ్.ఎమ్.యస్, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండటం తదితర పలు విషయాలపై వివరించారు. మహిళా సంబంధిత నేరాలు, దిశా అధికారులు వారి సిబ్బందితో అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చిట్టినగర్ లోని బంకా రామకష్ణ వీధి, సిండికేట్ బ్యాంకు కాలనీ ఏరియాల లోని వివిధ ప్రదేశాలలో గల ఏరియాలో ప్రజలకు, పోలీస్ అధికారులు , సిబ్బంది చేరువ వాహనం ద్వారా పైన తెలిపిన వాటితో పాటు చిన్నపిల్లలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ అంటే ఏంటి అనే విషయాలు ,నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై వివరించారు. చిన్న చిన్న వీడియోల రూపంలో ఎల్ఇడి స్క్రీన్ పై ప్రదర్శించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో దిశా పోలీస్ స్టేషన్ అధికారులు సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయడమేమనగా పూతబోయిన వెంకాయమ్మ గారు, శ్రీమతి పూతబోయిన లక్ష్మీ గారికి రాసి ఇచ్చిన వీలునామా ఆస్తి. కోడూరు గ్రామంలోని సర్వే నెంబరు 378 లో గల తూర్పు అన్నం శివరంజని గారి భూమి, పడమర పంట బోదు, ఉత్తరం పూతబోయిన సుబ్బారావు భూమి, దక్షిణం అన్నం బలరామకృష్ణ భూమి, హద్దులు మధ్య గల 2 ఎకరాల 2 సెంట్లు వీలునామా వ్రాసినారు. ఈ వీలునామా ఆస్తిపై కోడూరు పిఏసిఎస్ నందు అప్పు (లోను) తీసుకునుచున్నారు. ఎవరికైనా అభ్యంతరం ఉన్న ఎడల కోడూరు పిఏసిఎస్ వారికి తెలియజేయవలసిందిగా కోరుచున్నాము.

ఇట్లు,
అర్జ వెంకట నగరాయులు,
కోడూరు పిఏసిఎస్ సిఈఓ.
ఫోన్ : 9100133340

ప్రకటన

కృష్ణాజిల్లా, గన్నవరం మండలం, గన్నవరం గ్రామంలో కొనాయి చెరువు ఏరియాలో ది. 18-05-2023వ తేదీన ఏలూరు జిల్లా ముసునూరు మండలం కాట్రేనిపాడు గ్రామంలో గల భూములకు చెందిన, నూజివీడు సబ్- రిజిస్టర్ ఆఫీసులో రిజిస్టర్ కాబడిన ఒరిజినల్ దస్తావేజు నెంబర్..401/2005, 402/2005 మరియు వాటి లింకు దస్తావేజులు 372/1975, 193/1991, 1675/1991, గల ఒరిజినల్ దస్తావేజులు పోయినవి. సదరు దస్తావేజులు గల కవర్ ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్ కు తెలియజేయగలరు. ఒకవేళ ఎవరైననూ సదరు దస్తావేజులను ఉపయోగించి ఏదైనా అక్రమ లావాదేవీలు జరిపిన యెడల అట్టి లావాదేవీలు చెల్లవని మరియు సదరు లావాదేవీలు జరిపిన వ్యక్తులు చట్టపరముగా శిక్షార్హులనితెలియజేయుచున్నాను.

ఇట్లు
చింతల పాండురంగ విఠల్,
S/o సాంబశివరావు
తిరుపతమ్మ గుడి బజార్, గన్నవరం,
గన్నవరం మండలం, కృష్ణాజిల్లా.
Cell. 9490163535

గన్నవరం
21-5-2023

దస్తావేజులు పోయినవి

పోలారెడ్డి విజయ W/o కేశవరెడ్డి అను నేను బెజ్జి రేణుబాబు వద్ద దస్తావేజు నెం. 455/2015 ద్వారా నున్నలోని ఆస్తిని విక్రయం పొందగా, ఆర్థిక బాధల నేపథ్యంలో ఆ ఆస్తిని విక్రయించుకునేందుకు 19-05-2023 కృష్ణాజిల్లా, తోట్లవల్లూరు వెళ్లి ఒకరికి ఒరిజినల్ దస్తావేజులను నేను నా భర్త చూపించగా వారు జిరాక్స్ కాపీలను కోరగా వెంటనే ద్విచక్ర వాహనంపై తోట్లవల్లూరు సెంటర్‌లోని జిరాక్స్ షాప్‌కి వెళ్లిచూడగా ఆ ఆస్థికి చెందిన 3104/2011 నెం. గల లింకు దస్తావేజు కనిపించలేదు. మార్గమధ్యంలో ఎంత వెదికిననూ, విచారించిననూ ఆచూకీ లభించలేదు. కావున 3104/2011 దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్సుకు ఆచూకీ తెలుపగలరు.

ఇట్లు
పోలారెడ్డి విజయ, W/o కేశవరెడ్డి,
నున్న, విజయవాడ రూరల్.
సెల్ : 7989493808

మహారాజశ్రీ ఎన్టీఆర్ జిల్లా నందిగామ 16వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
GWOP:21/2023

Between:
నల్లాని శివప్రసాద్ తండ్రి పెరుమాళ్లయ్య....పిటిషనర్
మరియు
లేరు ...రెస్పాండెంట్లు

శ్రీ నందిగామ 16వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో మా క్లైంట్ అయిన నల్లాని శివప్రసాద్ తండ్రి పెరుమాళ్లయ్య, ముప్పాళ్ళ గ్రామం, చందర్లపాడు మండలం, ఎన్టీఆర్ జిల్లా. అను అతను ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు మండలం ఏటూరు గ్రామానికి చెందిన మైనర్లు అయిన 1.మన్నే వెంకట నాగసాయి దత్తు కుమార్, వయసు 16 సం..,2.మన్నే రేవంత్ కుమార్ వయసు 14 సం...లను గార్డియన్‌గా తనను అపాయింట్ చేయమని, శ్రీ నందిగామ 16వ జిల్లా జడ్జి కోర్టు నందు గార్డియన్ OP. నెం 21/2023 గా కేసు వేసినారు. పై నెంబర్ గల కేసు శ్రీ నందిగామ 16వ జిల్లా కోర్టు నందు ది 24.5 .2023 న వాయిదా ఉన్నది. దీనిపైన ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు ఉన్న యెడల శ్రీ 16వ జిల్లా కోర్టు నందిగామ నందు 24.5 .2023 తేదీ ఉదయం గం. 10:30 ని. లకు స్వయంగా మీరు గాని, మీ ప్లీడర్ గారి ద్వారా గాని హాజరు అవ్వగలరని తెలియజేస్తున్నాము. లేనియెడల మీ పరోక్షమున శ్రీ పై కేసు పిటిషనరు అనుకూలంగా తీర్పు ఇవ్వబడును.

(By Order this Court)

ఇట్లు
బొందలపాటి రామకృష్ణ,
న్యాయవాది, నందిగామ.

నందిగామ
తేదీ 22.5.2023

29న చలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయాలి

తోట్లవల్లూరులో...

మోపిదేవిలో...

గన్నవరంలో...

గుడివాడలో...

మొవ్వలో..

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : తోట్లవల్లూరు మండలం లో ఉపాధి కూలీలు అనేక రకాల ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, జాబు కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి కనీసం పది రోజులు కూడా పని దినాలు ఉండటం లేదని, నామమాత్రంగా ఉపాధి హామీపథకం తోట్ల వల్లూరు మండలంలో కొనసాగుతుందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్. రఘు అన్నారు. సోమవారం తోట్లవల్లూరు గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో పని ప్రదేశంలో కలిసి మాట్లాడి వారి బాధల సాధకాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా అధ్యక్షులు ఎస్. ప్రకాష్ రావు, కే.కొండల బాబు, శ్రీనివాసరావు పలువురు కార్మికులను కలిసి 29వ తేదీ ఉపాధి హామీ పథకం 200 రోజులు కొనసాగించాలని కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహిస్తున్నామని అందరూ ఇందులో పాలుపంచుకొని తమ హక్కుల సాధనకై పోరాటానికి రావాలని కోరారు. మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నీరుగారుస్తోందన్నారు. కార్మికులకు కష్టం కార్పొరేట్లకు లాభం చేకూర్చే విధంగా మోడీ ప్రభుత్వం తీరు ఉందని, దీనిని నిరసిస్తూ కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాలో పాల్గొనాలని కోరారు. **ప్రజాశక్తి-మోపిదేవి :** మోపిదేవి మండలం పెదప్రోలు గ్రామాలలో సోమవారం వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఉపాధి కూలీలను కలుసుకుని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బండి ఆదిశేషు మాట్లాడుతూ ఉపాధి కూలీల హక్కుల సాధనకై ఈనెల 29వ తేదీన నిర్వహించనున్న చలో కలెక్టరేట్ జయప్రదం చేయాలని కోరారు. ఉపాధి కూలీలకు 210 దినాలు కావాలని, కేరళ తరహాలో 600 రూపాయలు కూలి ఇవ్వాలని, జాబ్ కార్డు ఉన్న ప్రతి వ్యక్తికి ఉపాధి హామీ కూలి పని కల్పించాలని లేని యెడల సగం కూలి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు పనిముట్లు ఇవ్వాలని వినతి

ప్రజాశక్తి-గన్నవరం : ఉపాధి కూలీలకు పనిముట్లు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు మల్లంపల్లి ఆంజనేయులు డిమాండ్ చేశారు. సోమవారం గన్నవరం పంచాయతీ కార్యాలయంలో ఉపాధి కూలీలు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ.. ఉపాధి కూలీలకు రోజు వేతనం 600 వచ్చేలా చూడాలన్నారు. ఎంత పని చేసినా రోజు వేతనం 150 దాటడం లేదని కూలీలు తమ దష్టికి తెచ్చారని, ప్రభుత్వం వేసవి ఎండల దష్టిలో పెట్టుకుని వేతనం పెంచాలన్నారు. ముఖ్యంగా మంచినీరు, మజ్జిగ పంపిణీ చేయాలన్నారు. ఈ వేసవిలో 200 రోజులు పనులు చూపించాలన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంతో చర్చించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సురగాని సాంబశివరావు, మిరప నాగేశ్వరరావు, మహిళా కూలీలు పాల్గొన్నారు.

ఉపాధి హామీ కార్మికులకు వేసవి అలవెన్సులు ఇవ్వాలి : సిఐటియు

ప్రజాశక్తి - గుడివాడ : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్మికులకు సమ్మర్ అలవెన్సులు ఇవ్వాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్‌సిపి రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం గుడివాడ రూరల్ మండలం తట్టివర్రు గ్రామంలోని ఉపాధి హామీ కూలీల దగ్గరకు ప్రజాసంఘ నాయకులు వెళ్లి వాళ్ళ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్‌సిపి రెడ్డి మాట్లాడుతూ కూలీలకు వందరోజుల పని దినాలు కల్పించేలా ప్రభుత్వం తీసుకో వాలని కోరారు. గతంలో పలుగు, పార, టెంట్ హౌస్, మంచినీళ్లు, సమ్మర్ అలివిన్స్ ఇచ్చేవారని ఇప్పుడు అవి ఇవ్వడం లేదన్నారు. ప్రతి జాబు కార్డుకి 100 రోజులు పని కల్పించాలని ఈనెల 29వ తేదీన కలెక్టర్ ఆఫీస్ వద్ద జరిగే సామూహిక రాయబారంలో పాల్గొనాలని ఉపాధి హామీ కూలీలను కోరారు. ఈ కార్యక్రమంలో సి ఐ టి యు నాయకులు పి రజిని తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - మొవ్వ :** ప్రతిజాబ్ కార్డుకు కచ్చితంగా 100 రోజుల పని కల్పించాలని, ఉపాధి కూలీ రూ.600లకు పెంచాలని పలుగు, పార, టెంటు, మంచినీరు, సమ్మర్ ఎలవెన్సులు, మేట్లకు పారితోషకం కొనసాగించాలని కోరుతూ ఈనెల 29వ తేదీ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం కృష్ణాజిల్లా కమిటీ తలపెట్టిన కలెక్టర్‌తో సామూహిక రాయభారం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎపి కౌలు రైతు సంఘం సహాయ కార్యదర్శి శీలం నారాయణరావు ఉపాధి కార్మికులకు విజ్ఞప్తి చేశారు. సోమవారం అయ్యంకి గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన ఆయన ఉపాధి కార్మికులతో మాట్లాడుతూ ప్రతి యేటా బడ్జెట్‌లో కేటాయింపులు తగ్గించటం ద్వారా ఉపాధీ హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసే కుట్ర చేస్తుందని విమర్శించారు. దీనిలో భాగంగానే ఆన్‌లైన్ మచ్చర్ నమోదు, మౌళిక సదుపాయాలలో కోత, మేట్ల పారితోషకం ఎత్తివేత చేస్తున్నారన్నారు. ఉపాధి హామీ చట్టంపై కార్మికులకు అవగాహన కల్పించి గ్రామీణ పేదలకు కొండంత అండగా ఉన్న ఉపాధి పథకాన్ని కాపాడుకునేందుకు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం కృష్ణాజిల్లా కమిటీ చేపట్టిన ఈ నెల 29న కలెక్టర్‌తో సామూహిక రాయభారం కార్యక్రమంలో ఉపాధి కార్మికులు విరివిరిగా పాల్గొని విజయవంతం చేయాలని శీలం నారాయణరావు కోరారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఈ మేరకు రూపొందించిన కరపత్రాలను పంపిణీ చేశారు.

తేజస్వంత్ ను సత్కరిస్తున్న వెంకటేశ్వరరావు తదితరులు

పదో తరగతి విద్యార్థికి సత్కారం

ప్రజాశక్తి-అవనిగడ్డ : పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో 600 మార్కు లకు 596 మార్కులు సాధించి ఆంధ్రప్రదేశ్లో రెండో ర్యాంకు సాధిం చిన విద్యార్థి దుట్టా తేజస్వంత్‌ను ఎస్ ఎంహెచ్‌ఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. సోమవారం ఫౌండేషన్ కార్యాలయం వద్ద ఫౌండేషన్ అధ్యక్షులు సీనియర్ న్యాయవాది జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో విద్యార్థిని సత్కరించారు. తేజస్వంత్ మోపిదేవి మండలం కొక్కిలిగడ్డ కొత్తపాలెం గ్రామానికి చెందిన దుట్ట అమర్చంద్ వెంకటేశ్వరమ్మ కుమారుడు. చల్లపల్లిలోని శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యను అభ్యసించాడు. ఈ కార్యక్రమంలో న్యాయవాది దామెర్ల నాగరాజు, ఫౌండేషన్ సభ్యులు దొంగల చంద్రశేఖర్, భోగిరెడ్డి ఆదినారాయణ, ఆకుల నాగ ప్రతాప్, మతి రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులపై దాడి చేసిన వారిని శిక్షించాలి

ప్రజాశక్తి- గన్నవరం : హైదరాబాద్, కర్నూలులో విలేకరులపై దాడికి నిరసిస్తూ ఏపీయూడబ్ల్యూజె ఆధ్వర్యంలో సోమవారం గన్నవరంలో నిరసన ప్రదర్శన నిర్వహించి ఎం ఆర్ ఓ కు వినతి పత్రం అందజేచారు. ఈ కార్యక్రమంలో ఏపీయుడబ్ల్యూజె జిల్లా కార్యదర్శి మున్నంగి నిరీక్షణరావు, జిల్లా ఉపాధ్యక్షులు అట్లూరి రాజశేఖర్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ఉపాధ్యక్షులు ధనియాల అప్పారావు, జిల్లా నాయకులు దావీదు, గన్నవరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కలపాల కరుణకరవు, ఉప అధ్యక్షులు చాంగంటిపాటి వెంకటేశ్వరవు, బడుగు గౌరీశంకర్, రాజేష్ పాల్గొన్నారు.

ఉద్యోగుల రిలే నిరాహార దీక్ష

ప్రజాశక్తి-పెదపా రు పూడి : పెదపా రుపూడి మండ లంలో ప్రభుత్వ ఉద్యో గులు స్థానిక తహ సీల్దార్ కార్యా లయం వద్ద రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఎపిజిఇఎ) రాష్ట్ర అధ్యక్షులు కె.ఆర్. సూర్యనారాయణ పిలుపు మేరకు కష్ణాజిల్లా అధ్యక్షులు పి. రాము సూచనలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని పామర్రు నియోజకవర్గం అధ్యక్షులు కె. యేసుబాబు తెలిపారు. ఉద్యోగుల బకాయిల చెల్లింపులు, జీతాలకు చట్టబద్ధత, సిపియస్ రద్దు వంటి అంశాలను ప్రభుత్వం వారు పరిశీలించి తగు నిర్ణయం తీసుకోవాలని కోరుతూ ఈ రిలే నిరాహార దీక్షను చేపట్టినట్టు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి విజయ్ కుమార్, ట్రెజరర్ జి. శివ నాగమణి, ఉపాధ్యక్షులు బి. చంద్రశేఖర్ పాటుగా ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నం నియోజకవర్గం గుండుపాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నందమూరి తారక రామారావు శతజయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ ఉత్సవాల్లో మాజీ మంత్రి వర్యులు పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర, ముఖ్యఅతిథి శాసనసభ్యులు గద్దె రామ్మోహన్, మాజీ పార్లమెంటు సభ్యులు కొనకళ్ళ నారాయణరావు, డిప్యూటీ మాజీ స్పీకర్ బూరగడ్డ వ్యాదా వ్యాస్ ,రాష్ట్ర కార్యదర్శి కొనకళ్ల బుల్లయ్య ,గొర్రెపాటి గోపీచంద్, కైకలూరు నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకులు బి కెఎం నాని, గుండుపాలెం టిడిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

విద్యతోపాటు క్రీడల్లోనూ ముందుండాలి

ప్రజాశక్తి-పమిడిముక్కల : విద్యతోపాటు ఆటల్లో కూడా యువత ప్రావీణ్యత సంపాదించి దేశానికి మంచి పట్టుకొమ్మలు కావాలని పామర్రు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మరల కుమార్ రాజా అన్నారు. సోమవారం పమిడిముక్కల మండలంలోని వీరంకిలాకులలో ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కుమార్‌రాజా మాట్లాడుతూ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు క్రమశిక్షణతో ఆటలు ఆడాలని అన్నారు. నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టిందని, ఆయన పేరు మైన క్రికెట్ ఆడటం ఎంతో శుభపరిణామము అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జక్కా శ్రీనివాసరావు, ఆలీ, పర్చూరు వెంకటేశ్వరరావు, కొల్లూరు బాబ్జి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాజులపాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పోర్ట్ ప్రారంభోత్సవ సభ కాదు..వైసిపి వీడ్కోలు సభ

- టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరగడ్డ వేదవ్యాస్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : బందర్ పోర్ట్ పనులు ప్రారంభం పేరుతో వైసిపి,స్థానిక శాసనసభకు వీడుకోలు సభ ఘనంగా జరుపుకున్నారని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరగడ్డ వేదవ్యాస్ ఎద్దేవా చేశారు. సోమవారం స్థానిక టిడిపి నియోజక కార్యాలయంలో నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో వేదవ్యాస్ మాట్లాడుతూ గతంలో చంద్రబాబు శంకుస్థాపన చేసిన భోగాపురం ఎయిర్ పోర్టు పనులు చేపట్టకుండా నిర్వీర్యం చేసిన జగన్ రెడ్డి, మొన్నీ మధ్యే మరోసారి శంకుస్థాపన చేశారని, అలాగే గతంలో చంద్రబాబు కడప స్టీల్ ప్లాంట్ కు శంకుస్థాపన చేసి, బడ్జెట్ కేటాయిస్తే.. జగన్ రెడ్డి మూడేళ్లలో పూర్తి చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చాక నాలుగేళ్ల తర్వాత మరోసారి శంకుస్థాపన చేశారన్నారు. నాలుగేళ్ల తర్వాత అది కూడా ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బందర్ పోర్టు గుర్తొచ్చిందా? ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నపుడు ఏం మాట్లాడావో కనీసం గుర్తుందా? అని ప్రశ్నించారు. ఎన్నికలకు సంవత్సరం ముందు శంకుస్థాపనలు ఏంటి అన్న జగన్ రెడ్డి.. ఇప్పుడేం

మాట్లాడుతున్న వేదవ్యాస్

చేస్తున్నాడో తెలియదా? అని ఎద్దేవా చేశారు. చంద్రబాబు నాయుడు నాలుగు పోర్టులు రామాయపట్నం, దుగిరాజు పట్నం, మచిలీపట్నం, కాకినాడ పోర్టు పనులకు శంకుస్థాపనలు చేసి, నిదులిచ్చి, భూసేకరణ కూడా చేయించారని ,వాటిని అధికారంలోకి వచ్చినప్పటి నుండి నీరుగార్చి ఇప్పుడు హడావుడి చేస్తున్నారన్నారు. నాడు పోర్ట్ నిర్మాణం చేయకపోతే రాజకీయ సన్యాసం చేస్తానని చెప్పిన స్థానిక శాసన సభ్యులు పేర్ని ,నాని ఇప్పుడు ఎలాగూ పోర్ట్ నిర్మించ లేనని తెలిసి రాజకీయ వీడ్కోలు చెప్పుకున్నాడని ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు గోపి చంద్, ఎం వి.బాబా ప్రసాద్, ఇలియాస్ పాషా, వెంకన్న ,పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి - మొవ్వ : మానవ సేవే మాధవ సేవ అనే నానుడిని నిజం చేస్తూ వేసవి దాహార్తిని తీర్చేందుకు మొవ్వ మండలం, వేములమడ వి.ఆర్.ఓ చల్లపల్లి శ్రీనివాసరావు తన వంతు సాయంగా వివిధ ప్రదేశాలలో మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. మొవ్వ బస్‌స్టాండు, కోర్టు, తహాశీల్దార్ కార్యాలయం, ట్రెజరీ కార్యాలయం, ఎంపిడిఓ కార్యాలయం తదితర ప్రదేశాలలో 300 మజ్జిగ ప్యాకెట్లను సోమవారం పంపిణీ చేశారు. మజ్జిగ పంపిణీ చేసిన విఆర్ఓ చల్లపల్లి శ్రీనివాసరావును పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు అభినందించారు.

'ద్వారావతి' అన్నదానం అభినందనీయం : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ: అన్నదానానికి మించిన దానం మరొకటిలేదని, పేదల ఆకలి తీర్చి అండగా నిలుస్తున్న ద్వారావతి ఫౌండేషన్ సేవలను స్వచ్ఛంద సంస్థలు స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అన్నారు. కలెక్టరేట్ ఆవరణలో ద్వారావతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత అన్నదానం కార్యక్రమాన్ని సోమవారం కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని సుదూర ప్రాంతాల నుండి అనేక మంది ఆర్జీదారులు కలెక్టరేట్‌లో నిర్వహించే స్పందన కార్యక్రమానికి వస్తుంటారని, అటువంటి వారికి ద్వారావతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి సోమవారం అన్నవితరణ, మజ్జిగను పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ప్రతిరోజు దాదాపు 200 మందికి పైగా పేదలకు అన్నదానం కార్యక్రామన్ని నిర్వహించడం సామన్యమైన విషయం కాదన్నారు. సేవ చేయాలన్న దృక్పథం ఉన్నప్పటికి వ్యయ ప్రయాసలతో ప్రతిరోజు సేవా కార్యక్రమాలలో నిమగ్నమవడం వారి దార్శికతకు నిదర్శనమన్నారు. ప్రజల ఎండ తీవ్రత నుండి తట్టుకునేలా చలివేంద్రాలను ఏర్పాటు చేసి చల్లటి తాగునీరు, మజ్జిగను పంపిణీ చేసేందుకు

అన్నదానాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ డిల్లీరావు

స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలన్నారు. ద్వారావతి ఫౌండేషన్ చైర్మన్ జి.సంతోష్‌కుమార్ సాయి మాట్లాడుతూ తమ సంస్థ గౌరవ అధ్యక్షులు చలువాది మల్లికార్జునరావు ఆధ్వర్యంలో నిర్వహించే సామాజిక సేవా కార్యక్రమాలలో భాగంగా కలెక్టరేట్‌లో ఆర్జీదారుల కోసం అన్నదానం, మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌వో కె.మోహన్‌కుమార్, కలెక్టరేట్ ఏవో ఇంతియాజ్ పాషా, ద్వారావతి ఫౌండేషన్ ప్రతినిధులు వై సుధాకర్, టి బాలాజీ, డి.ఖాశీం తదితరులు పాల్గొన్నారు.

రైటప్: అర్జీలను స్వీకరిస్తున్న కలెక్టర్, పక్కన జెసి...

స్పందన అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

స్పందనలో నమోదయ్యే ఆర్జీలను సత్వరమే పరిష్కరించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో కలెక్టర్ డిల్లీరావు, జాయింట్ కలెక్టర్ డా. పి. సంపత్‌కుమార్, డిఆర్‌వో కె. మోహన్‌కుమార్ ఆర్జీదారుల నుండి 86 వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా సుదూర ప్రాంతాల నుండి తమ సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో ఆర్జీలు సమర్పిస్తారన్నారు. గ్రామ వార్డు సచివాలయాలు, 1902 కాల్ సెంటర్, స్పందన మొబైల్ యాప్, జగనన్నకు చెబుదాం, వెబ్ అప్లికేషన్ ద్వారా నమోదవుతున్న అర్జీలను ఎప్పటికప్పుడు సంబంధిత అధికారి పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ డిల్లీరావు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

29వ డివిజన్లో సుందరయ్య వర్ధంతి

ప్రజాశక్తి-విజయవాడ: దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి 29వ

డివిజన్‌లోని మధురానగర్ ఇందిరా కాలనీ, కొబ్బరితోట ప్రాంతంలో సోమవారం జరిగింది. ముందుగా సుందరయ్య చిత్రపటానికి నాయకులు, కార్యకర్తలు పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కమ్యూనిస్టు ఉద్యమానికి, దేశానికి సుందరయ్య చేసిన సేవలను ఈ సందర్భంగా నాయకులు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ సిటీ కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, నాయకులు జనార్ధన్, ఐ వెంకటనారాయణ,రంగారావు తదితరులు పాల్గొన్నారు.

'క్షీర బంధును వినియోగించుకోవాలి'

ప్రజాశక్తి-మైలవరం: పాలు అధికంగా పోసి పశుపోషులు క్షీర బంధు, కళ్యాణమస్తు పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ది కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు అన్నారు. మండలంలోని కొత్తగూడెం పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘంను సోమవారం

సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతులు వెన్న శాతాన్ని పెంచుకోవాలని సూచించారు. పశువుల ఇన్సూరెన్స్ ను తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. సంవత్సరంలో 360 లీటర్లు పోసిన వారికి 2/3 సబ్సిడీ ఇస్తున్నామన్నారు. ఈ సందర్భంగా సంఘం మాజీ అధ్యక్షులు అవుతు.మోహన్ రెడ్డి తో పాటు పలువురిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సంఘం అధ్యక్షులు అప్పిడి సాంబి రెడ్డి,సూపర్వైజర్ గోపికష్ణ, శంకర్రావు, క్లస్టర్ మేనేజర్ యశ్వంత్ పాల్గొన్నారు.

విద్యార్థులకు పోటీలు

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ బ్రాంచ్ గ్రంథాలయంలో వేసవి శిక్షణ తరగతులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. విద్యార్థిని విద్యార్థులకు ఆటల పోటీలు, డాన్స్, వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. సోమవారం విద్యార్థిని విద్యార్థులకు పలు అంశాలపై వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు,కథలు చదివించుట, ఇంగ్లీష్ గ్రామర్ , కంప్యూటర్ శిక్షణ నిర్వహించారు. అర్హులైన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాల అధికారి షేక్ మస్తాన్వలి, తెలుగు మాస్టారు నాగుల మీరా, వేణు మాస్టారు పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలకు భూమిపూజ

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు: యాత్రికుల అవసరాల దష్ట్యా ప్రాధాన్యత క్రమంలో ఆలయం వద్ద అభివద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని సబ్ కలెక్టర్, కార్యనిర్వహణాధికారి రమేష్ నాయుడు పేర్కొన్నారు. మున్నేటి అవతల గల అమ్మవారి ఆడిటోరియం వద్ద 3.75 కోట్ల రూపాయలతో నిర్మాణం చేయనున్న వివిధ అభివద్ధి కార్యక్రమాలకు సోమవారం ఆలయ చైర్మన్ చెన్న కేశవ రావు ధర్మకర్తలు తో కలిసి భూమి పూజ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడిటోరియం వద్ద భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో భాగంగా కళ్యాణ మంటపం, రెండు మినీ ఫంక్షన్ హాల్స్, ఆధునిక సౌకర్యాలతో గదులు, వంటి అనేక సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. అంతకుముందు ఆలయ వేదపండితులు, అర్చకులు పురోహితులు లో ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి శాస్త్రోక్తంగా శంకు స్థాపన చేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ఈఈ వైకుంఠరావు, ఎఈ రాజు, అధికారులు పాల్గొన్నారు.

'సమన' విద్యార్థులకు ఉద్యోగావకాశాలు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సులు చేసిన వారికి మంచి ఉపాధి అవకాశాలు ఉన్నాయని సమన కాలేజ్ ఆఫ్ డిజైన్ స్టడీస్ చైర్మన్ సమానా మూసావి అన్నారు. సమన కాలేజ్ విద్యార్థులు ఉపాధి అవకాశాలు సాధించిన సందర్భంగా సోమవారం కళాశాలలో విద్యార్థులకు అభినందన సభ నిర్వహించారు. ఈసందర్భంగా కళాశాల చైర్మన్ సమన మూసవి మాట్లాడుతూ తమ కళాశాలలో ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సులు చేస్తున్న విద్యార్థులు పది మందికి ఉద్యోగ అవకాశాలు లభించాయని తెలిపారు. ఫ్యాషన్ డిజైనింగ్ ఫైనలియర్ కోర్సులు చదువుతున్న విద్యార్థులుకు అంతర్జాతీయ ఫ్యాషన్ బ్రాండ్స్ అయిన కెల్విన్ క్లీన్, టామి హిల్ ఫిగర్స్ సంస్థలలో ఉపాధి అవకాశాలు పొందినట్లు తెలిపారు. ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సులు పూర్తి చేసిన వారికి వంద శాతం ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ఈసందర్భంగా సంస్థ విద్యార్థులను అభినందించారు.

అర్జీలను స్వీకరిస్తున్న మేయర్

విఎంసి స్పందనకు 18 అర్జీలు

ప్రజాశక్తి-విజయవాడ

ప్రజల నుంచి స్వీకరించిన అర్జీల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి కోరారు. కమాండ్ కంట్రోల్ రూమ్‌లో సోమవారం స్పందన కార్యక్రమం జరిగింది. నగరంలోని ఆయా ప్రాంతాల నుంచి విచ్చేసిన ప్రజల నుంచి 18 అర్జీలను స్వీకరించిన మేయర్ మాట్లాడుతూ ప్రజల నుంచి తీసుకున్న అర్జీలకు సంబంధించిన సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, వాటి పరిష్కారానికి అధికారులు చర్యలుతీసుకోవాలని కోరారు. ప్రధానంగా మంచినీటి సమస్యతో పాటు డ్రైనేజీ కాలువలు, రహదారులు, విద్యుత్ తదితర సమస్యలకు అర్జీలు వచ్చాయని, వాటిని వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

24వ డివిజన్‌లో ఎంఎల్‌ఎ విష్ణు పర్యటన

ప్రజాశక్తి-విజయవాడ: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాల పథకాల ద్వారా పేద కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నాయని ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. 24వ డివిజన్ 91వ వార్డు సచివాలయ పరిధిలో సోమవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ అవుతు శ్రీ శైలజారెడ్డి, స్థానిక కార్పొరేటర్ కుక్కల అనితతో కలిసి ఆయన పాల్గొన్నారు. సీతారాంపురం పరిధి నేతాజీ వీధి, బోయపాటి వారి వీధుల్లో పర్యటించారు. స్థానికంగా ఉండే సమస్యలపై ఆరా తీసి వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుక్కల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నలుగురికి కారుణ్య నియామక పత్రాలు అందజేత

ప్రజాశక్తి-విజయవాడ: నగరపాలక సంస్థలో వివిధ విభాగములలో విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణాలతో మరణించిన వారి కుటుంబ సభ్యులలో ఒకరికి కారుణ్య నియామక ఉద్యోగ అవకాశం కల్పిస్తూ సోమవారం కమాండ్ కంట్రోల్ రూమ్‌లో మేయర్ రాయన భాగ్యలక్ష్మి నలుగురికి కారుణ్య నియామకపు ఉత్తర్వుల పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ విద్యార్హతలను బట్టి పబ్లిక్ హెల్త్ వర్కర్స్ -2, సోషల్ వర్కర్, గర్ల్ నెర్ వంటి పోస్టింగ్‌లను కేటాయిస్తూ వివిధ విభాగములలో ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు మేయర్ అన్నారు. ఉద్యోగంలో చేరిన వారందరూ విధి నిర్వహణలో బాధ్యతయుతంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎసిజి ఎం.శ్యామల పాల్గొన్నారు.

రియల్ మి ఎన్53 విడుదల

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: అత్యంత విశ్వసనీయమైన టెక్నాలజీ బ్రాండ్ రియల్‌మీ నార్జో ఎన్ 53 స్మార్ట్ ఫోన్‌ను ఆవిష్కరించినట్లు సంస్థ బిజినెస్ డెవలప్‌మెంట్ మేనేజర్ మనీష్ కుమార్ మిశ్రా తెలిపారు. నగరంలోని ఓ హెూటల్‌లో సంస్థ ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈస్మార్ట్‌ఫోన్‌లో అత్యాధునిక ఫీచర్లు ఉన్నాయని తెలిపారు. 33 డబ్ల్యు ఫాస్ట్ ఛార్జింగ్ టెక్నాలజీతో పాటు 50 మెగా ఫిక్సెల్ ఏఐ కెమెరా దీని ప్రత్యేకత అన్నారు. దీర్ఘకాలం ఉండే 5000 ఎం.ఏ.హెచ్. బ్యాటరీతో ఉంటుందన్నారు.

చిన్నారుల శ్వాస సంబంధ వ్యాధులపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

చిన్నారుల శ్వాస సంబంధ వ్యాధులపై అవగాహన అత్యవసరమని ప్రముఖ నియోనాటాలజిస్టు కన్సల్టెంట్ డాక్టర్ వంశీ శివరామరాజు అన్నారు. మెడికేర్ సంస్థ సిప్లా ఆధ్వర్యంలో ప్రపంచ ఆస్తమా అవగాహనా మాసం సందర్భంగా నగరంలోని మెడికేర్ సంస్థ కార్యాలయం నందు శ్వాస సంబంధ వ్యాధులపై అవగాహనా కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా ప్రముఖ వైద్యులు శివరామరాజు మాట్లాడుతూ ముఖ్యంగా ఇటీవల కాలంలో చిన్నారుల్లో శ్వాస సంబంధ సమస్యలు ఎక్కువగా వస్తున్నాయని ప్రాథమిక దశలోనే చికిత్స అందిస్తే సురక్షితంగా ఉండవచ్చని తెలిపారు. అన్నికంటే ముఖ్యంగా వ్యాధి పై తల్లిదండ్రులు, ప్రతి ఒక్కరూ అవగాహన కలిగిఉండాలన్నారు. చిన్ని పిల్లల్లో శాస్వ సమస్యల గురించి అనేక అపోహలు ఉన్నాయని వాటిని తొలగించడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు.

అభివృద్ధి కోసం ఎవరితోనైనా కలిసి పని చేస్తా

విజయవాడ ఎంపి కేశినేని నాని

ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజల అభివృద్ధికి ఎవరు సహకరించినా వారితో కలిసి పని చేస్తానని ఎంపి కేశినేని శ్రీనివాస్ (నాని) అన్నారు. నగరంలోని తన కార్యాలయం వద్ద సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తాను ప్రతిపక్ష పార్టీ ఎంపిని అయినప్పటికీ, తన పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని అధికార పార్టీకి చెందిన ఆయా ఎమ్మెల్యేలు ముందుకు వచ్చి అభివృద్ధికి సహకరిస్తే తప్పని సరిగా తాను కూడా అండగా నిలుస్తానన్నారు. తాను ప్రజాహితం కోరుకుంటానన్నారు. రూ.13 కోట్ల దాకా తన నియోజకవర్గ ప్రజల మంచినీటి సదుపాయం కోసం ఖర్చు చేశానని, 300 ట్యాంకర్లతో మంచినీటిని సరఫరా చేశానని ఎంపి వివరించారు. రూ.1.96 కోట్లతో విజయవాడ ఆటోనగర్ వాటర్ ట్యాంక్ కోసం ఖర్చు చేస్తున్నామని, దానికి స్థానిక ఎమ్మెల్యే సహకరిస్తున్నారని అన్నారు. అలాగే జగ్గయ్యపేటలో రూ.80 లక్షలతో కమ్యూనిటీ హాలు నిర్మాణంలో స్థానిక ఎమ్మెల్యే ఉదయభాను చొరవ చూపితే దానికి తాను కూడా ముందుండి సహకరించానన్నారు. తిరుపతిలో ఏర్పాటు చేయనున్న కేన్సర్ ఆసుపత్రికి తన సహకారం ఉందని, అయితే దానిని తాను ఎప్పుడు బయటకు చెప్పుకోలేదని అన్నారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు గన్నె వెంకటనారాయణప్రసాద్ (అన్న) తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.